విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729
# పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు...
PEN SATTA Telugu Daily



సంపుటి : 3 | సంచిక : 282 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | బుధవారం 4 మార్చి 2026 | పేజీలు : 08 | వెల : 03
Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



# బాంబుల వర్షం

- టెహ్రాన్, బీరుట్‌లపై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు
- ఇరాన్ అధ్యక్ష భవనం నేలమట్టం
- 2 అణు కేంద్రాలు, సుప్రీం లీడర్ ఎన్నిక జరిగే భవనంపైనా క్షిపణులు
- లెబనాన్‌లోకి ప్రవేశించిన ఇజ్రాయెల్ సైన్యం
- ఇప్పటిదాకా 787 మంది ఇరానీయుల మృతి
- అమెరికా లక్ష్యంగా గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు
- సౌదీ, కువైట్‌లలోని యూఎస్ ఎంబసీలపై డ్రోన్లు
- అమెజాన్ డేటా సెంటర్లపైనా..
- ఆరుగురు అమెరికా సైనికుల మృత్యువాత
- దాడికి గురైన నౌకలోని ముగ్గురు భారతీయ సిబ్బంది మరణం
- ఇరాన్‌పై ఖతార్ ఎదురుదాడి..



పశ్చిమాసియాలో బాంబుల వర్షం కురుస్తోంది. యుద్ధం నాలుగో రోజైన మంగళవారం దాడులు మరింత ఉధృతమయ్యాయి. ఇరాన్, లెబనాన్‌లపై అమెరికా-ఇజ్రాయెల్ విరుచుకు పడ్డాయి. ఇరాన్ అధ్యక్ష భవనంతోపాటు రెండు అణు కేంద్రాలపై దాడులు చేశాయి. ఖమేనీ వారసుడిని ఎన్నుకోవడానికి ఓటింగ్ నిర్వహించాల్సిన కార్యాలయంపైనా బాంబులు వేశాయి. మరోవైపు హెజ్‌బొల్లా లక్ష్యంగా దాడులకు దిగిన ఇజ్రాయెల్ సైన్యం.. లెబనాన్‌లోకి ప్రవేశించింది. ఇటు అమెరికా స్థావరాలు, ఎంబసీలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. అమెజాన్ సెంటర్లపైనా దాడులు చేసింది. యుద్ధం కారణంగా మరణాల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఒక్క ఇరాన్‌లోనే నాలుగు రోజుల్లో 787 మంది మృతి చెందారు. లెబనాన్‌లో 52 మంది మృత్యువాత పడ్డారు. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ దాడి చేసిన నౌకలోని సిబ్బందిలో ముగ్గురు భారతీయులు మరణించారు. అమెరికాకూ పెద్ద దెబ్బే తగిలింది. ఆ దేశానికి చెందిన ఆరుగురు సైనికులు మరణించారు. 18 మందికి తీవ్రంగా గాయాలయ్యాయి. పశ్చిమాసియా లోని విమానాశ్రయాలు మంగళవారమూ తెరుచుకోలేదు. అక్కడ చిక్కుకున్న వారిలో అతి కొద్ది మందినే కొన్ని విమానాల ద్వారా తరలించగలిగారు. గల్ఫ్ దేశాల్లోని తమ పౌరులను అమెరికా ఖాళీ చేయిస్తోంది. ఐరోపా దేశాలూ తమ వారిని తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి.

- మిగతా 2లో



## రాజ్యసభకు నితిన్ నబీన్

**9 స్థానాలకు భాజపా అభ్యర్థుల వెల్లడి**

భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాజ్యసభ ఎన్నికల్లో బిహార్ నుంచి పార్టీ అభ్యర్థిగా మంగళవారం నామినేట్ అయ్యారు. మార్చి 16న జరగనున్న ఈ ఎన్నికలకు భాజపా 9 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఇందులో రాహుల్ సిన్హా (పశ్చిమ బెంగాల్), లక్ష్మీ వర్మ (ఛత్తీస్‌గఢ్),

- మిగతా 2లో



## భారత్ కు ఆయిల్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం

పశ్చిమాసియా సంక్షోభంతో ఇంధనం కొరత ఏర్పడితేభారత్ దేశానికి ఆయిల్ సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రష్యా ప్రకటించింది. గల్ఫ్ ఉద్రిక్తతలు ప్రపంచ చమురు సరఫరాకు ముప్పు కలిగించే అవకాశం ఉన్నందున నిరంతర సరఫరాకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా దౌత్య వర్గాలు వెల్లడించాయి .ఆరునుంచి 8వారాలపాటు చమురు డిమాండ్ ను తీర్చేందుకు తగినంత ముడి సరుకు, ఇంధన నిల్వలు

- మిగతా 2లో

## 2028 డిసెంబరు నాటికి అన్ని గ్రామాలకూ రోడ్లు, తాగునీరు

**ప్రణాళికలు తయారు చేసి దశల వారీగా అమలు చేయాలి**

**డిప్యూటీ సీఎం, అధికారులతో సీఎం చంద్రబాబు**



అమరావతి: రాష్ట్రంలోని అన్ని గ్రామాలకూ 2028 డిసెంబరు నాటికి రహదారులు, తాగునీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైన ప్రణాళికలు తయారు చేసి దశల వారీగా అమలుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉండవల్లిలోని సీఎం నివాసానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెళ్లి చంద్రబాబును కలిసిన సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై చర్చ జరిగింది. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని, రోడ్లు, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సీఎం, డిప్యూటీ సీఎం నిర్ణయించారు. జలజీవన్ మిషన్‌లో చేస్తున్న, చేపట్టబోయే పనులపైనా చర్చించారు. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే వీబీ జీరామ్‌జీ, కొత్తగా ప్రారంభమయ్యే 16వ ఆర్థిక సంఘం నిధులతోనూ గ్రామాల్లో రోడ్లు, తాగునీటి వ్యవస్థకు సంబంధించిన పనులు చేపట్టాలని సీఎం తెలిపారు. కేంద్ర పథకాల వినియోగంతో గ్రామాల్లో చాలా సమస్యలకు పరిష్కారం చూపొచ్చని అభిప్రాయపడ్డారు. తాగునీటి లభ్యత లేని గ్రామాలకు సమీప జలాశయాల నుంచి నీరు తీసుకునే విషయాన్ని పరిశీలించాలన్నారు. మూడేళ్లలో దశల వారీగా చేపట్టబోయే

- మిగతా 2లో

## సీఎంకు ధన్యవాదాలు



**-డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్**

'రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యమిచ్చి పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిధులు కేటాయిస్తున్న సీఎంకు ధన్యవాదాలు' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. సీఎంతో భేటీ అనంతరం ప్రకటన విడుదల చేశారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా.. గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలనే సంకల్పానికి బలమిస్తూ సీఎం నిధులు సమకూర్చుతున్నారు. సమావేశంలో జలజీవన్ మిషన్ ప్రాజెక్టు, రోడ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతానికి సీఎం విలువైన సూచనలు అందించారు' అని పేర్కొన్నారు.



## విజయవాడ - విశాఖపట్నం మధ్య బుల్లెట్ రైల్ కారిడార్

**విజయవాడ నుంచి కర్నూలుకు సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్**

**హైదరాబాద్-శ్రీశైలం-మార్కాపురం మధ్య కొత్త రైల్వే లైన్**

**8 రూట్లలో ఫైనల్ లొకేషన్ సర్వేకు రైల్వేశాఖ ప్రతిపాదనలు**

రాష్ట్రంలో రెండు కీలక నగరాలైన విజయవాడ-విశాఖపట్నం మధ్య బుల్లెట్ రైల్ నడిపేందుకు హైస్పీడ్ రైల్ కారిడార్ నిర్మించే ప్రతిపాదనను రైల్వేశాఖ పరిశీలిస్తోంది. దీనికోసం ఫైనల్ లొకేషన్ సర్వే చేయాలని భావిస్తోంది. అలాగే విజయవాడ-కర్నూలు మధ్య నేరుగా రైళ్లు నడపటమే కాకుండా, తక్కువ ప్రయాణ సమయం ఉండేలా చూసేందుకు సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్ కూడా నిర్మించాలనుకుంటోంది. వీటితోపాటు మరో ఆరు మార్గాల్లో కొత్త రైల్వే లైన్లు నిర్మించడంపై దృష్టిపెట్టింది. వీటన్నింటికీ ఫైనల్ లొకేషన్ సర్వే చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ రైల్వే అధికారులు.. రైల్వే బోర్డుకు ప్రతిపాదనలను పంపారు. బోర్డు నుంచి క్లియరెన్స్ వస్తే వీటిపై ముందడుగు పడనుంది. రాష్ట్రంలో నాలుగో మార్గంలో బుల్లెట్ రైల్ కారిడార్: దేశంలో వివిధ నగరాల మధ్య ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లు నిర్మించనున్నట్లు కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇందులో మన రాష్ట్రంలో.. రాజధాని అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై కారిడార్, కర్నూలు, అనంతపురం మీదుగా హైదరాబాద్-బెంగళూరు కారిడార్, చిత్తూరు మీదుగా చెన్నై-బెంగళూరు కారిడార్ కలిపి మొత్తం

- మిగతా 2లో



## 10.30 గంటలపాటు శ్రీవారి ఆలయం మూసివేత

**రాత్రి 8 గంటలకు దర్శనాలు పునఃప్రారంభం**

చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9 నుంచి రాత్రి 7.30 గంటల వరకు శ్రీవారి ఆలయం మూసివేశారు. దాదాపు 10.30 గంటల అనంతరం తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవాచనం, కైంకర్యాలు నిర్వహించి రాత్రి 8 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు. మంగళవారం మధ్యాహ్నం 3.26 నుంచి సాయంత్రం 6.47 గంటల వరకు

- మిగతా 2లో

## చర్చిద్దామన్నారు.. కానీ ఆలస్యమైందని చెప్పాను



ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశా రు. చర్చలకు సిద్ధమని ఇరాన్ నేతలు చెప్పారని.. అయితే, ఇప్పటికే

- మిగతా 2లో

## అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు



మంగళగిరి: రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామని చెప్పారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం ఏపీ ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టును చేపట్టింది. మంగళగిరిలో ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా పవన్ మాట్లాడారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగని తెలిపారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు.



## తెల్లవారుజామున అంగన్‌వాడీల అరెస్ట్

**విజయవాడ ధర్నాచౌక్‌లో ఉద్రిక్తత**



విజయవాడ ధర్నాచౌక్‌లో అంగన్‌వాడీల దీక్షలను పోలీసులు భగ్నం చేశారు. వేతనాలు పెంచడంతోపాటు ఇతర దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం వారు ధర్నా చౌక్‌లో ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. రాత్రి అక్కడే ఉంటూ.. తమ నిరసనలు కొనసాగించారు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో పోలీసులు భారీగా చేరుకొని వారిని

- మిగతా 2లో

# బాంబుల వర్షం

ఇరాన్ మళ్లీ అణు కార్యక్రమాన్ని ప్రారంభించడంవల్లే దాడులకు దిగామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు.
తమ ఎంబసీలపై ఇరాన్ దాడుల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. రియాద్‌లోని తమ ఎంబసీపై జరిగిన దాడి, అమెరికన్ సైనికుల హత్యకు ప్రతిస్పందన ఎలా ఉంటుందో వారు త్వరలోనే తెలుసుకుంటారని స్పష్టం చేశారు.
దోహా విమానాశ్రయంపై దాడులకు ప్రతీకారంగా ఇరాన్‌పై ఖతార్ దాడులు చేసింది. అయితే వివరాలు వెల్లడి కాలేదు.
ఇరాన్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా మిలిటెంట్లు రంగంలోకి దిగడంతో ఇజ్రాయెల్ మరింత దూకుడు పెంచింది. దక్షిణ లెబనాన్‌లోకి సైన్యాన్ని పంపింది. ఒకవైపు వైమానిక దాడులు చేస్తూనే మరోవైపు భూతల పోరుకు సిద్ధమైంది. మరోవైపు ఇజ్రాయెల్ సరిహద్దుల్లో మోహరించిన సైన్యాన్ని అక్కడి నుంచి తరలిస్తున్నామని లెబనాన్ ప్రభుత్వం వెల్లడించినట్లు 'నేషనల్ న్యూస్ ఏజెన్సీ' వెల్లడించింది.
ఇజ్రాయెల్‌తో బహిరంగ యుద్ధానికి సిద్ధమని హెజ్‌బొల్లా ప్రకటించింది. ఏడాదిగా ఓపిక పట్టామని, ఇక సహించేది లేదని ఆ సంస్థ ప్రతినిధి మహమూద్ కొమాతీ స్పష్టం చేశాడు.
ఇజ్రాయెల్‌లోని వైమానిక స్థావరంపై డ్రోన్లతో దాడులు చేశామని హెజ్‌బొల్లా వెల్లడించింది. వాటిని కూల్చేశామని ఇజ్రాయెల్ తెలిపింది.
ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇప్పటిదాకా లెబనాన్‌లో 52 మంది మృతి చెందారు.

**అగ్ర రాజ్యమే లక్ష్యం..**

సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న అమెరికా ఎంబసీపై రెండు డ్రోన్లతో ఇరాన్ దాడి చేసింది. స్వల్పంగా భవనం దెబ్బతింది. ఇప్పటికే కువైట్ ఎంబసీపై దాడులు జరిగాయి. దాడుల నేపథ్యంలో సౌదీ, కువైట్‌లలోని ఎంబసీలను అమెరికా మూసివేసింది. బీ ఖతార్ ఎనర్జీకి చెందిన రెండు కేంద్రాలపై ఇరాన్ దాడులు చేసింది.
యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని తమ డేటా సెంటర్లపై డ్రోన్ల దాడులు జరిగాయని అమెజాన్ ప్రకటించింది. బహ్రెయిన్‌లోని డేటా సెంటర్‌పైనా దాడి జరిగిందని వెల్లడించింది. బీ బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరంపై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ దాడులు చేసింది.
దుకం పోర్టులో చమురు నౌకపై డ్రోన్ దాడి జరిగిందని ఒమన్ వెల్లడించింది. అయితే ఎవరూ గాయపడలేదని స్పష్టం చేసింది.

**ముగ్గురు భారతీయులు..**

పశ్చిమాసియాలోని హర్మూజ్ జలసంధిలో పలు నౌకలపై ఇరాన్ దాడులు చేస్తోంది. విదేశీ జెండాతో వెళ్తున్న నౌకపై జరిగిన దాడిలో మరణించిన భారతీయుల సంఖ్య మూడుకు పెరిగింది. మరొక భారతీయుడు గాయపడ్డారు. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లలోని పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నామని భారత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ వెల్లడించింది.
పర్షియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో 37 భారతీయ రవాణా నౌకలు చిక్కుకున్నాయి. అందులో 1,109 మంది సిబ్బంది ఉన్నారు. ఈ నౌకల్లో కొన్ని ముడి చమురుతోపాటు ఎల్ఎన్‌జీని భారత్‌కు తీసుకొస్తున్నాయి.

**అమెరికాకూ నష్టమే..**

యుద్ధంలో ఇప్పటిదాకా అమెరికా సైనికులు ఆరుగురు మరణించారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. అమెరికా సెంట్రల్ కమాండ్ అధికార ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ ఈ విషయం వెల్లడించారు. వీరంతా కువైట్‌లో ఉన్నవారే.

**హర్మూజ్ జలసంధి మూసివేత**

ప్రపంచ వ్యాప్తంగా 5 శాతం చమురు సరఫరా జరిగే హర్మూజ్ జల సంధిని మూసివేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. ఈ మార్గం ద్వారా చమురు రవాణాకు ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలుంటాయని, ఆ ఓడలను తగులబెడతామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ సలహాదారు బ్రిగేడియర్ జనరల్ ఇబ్రహీం జబ్బారీ హెచ్చరించారు.
ఈ ప్రాంతంలో సుమారు 700 చమురు నౌకలు నిలిచిపోయాయి. బీ పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులతో అక్కడి నుంచి తిరిగి రావాలని డజనుకుపైగా దేశాల్లోని తమ పౌరులకు అమెరికా సూచించింది.
సైప్రస్‌పై ఇరాన్ దాడులకు దిగడంతో రక్షణ కోసం ఆ దేశానికి యుద్ధ నౌకలను పంపుతున్నట్లు బ్రిటన్, ఫ్రాన్స్ ప్రకటించాయి. సైప్రస్‌లోని బ్రిటన్ సైనిక స్థావరంపై దాడులు జరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నాయి.
యుద్ధం కారణంగా తమ గగనతలాన్ని పాక్షికంగా మూసివేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. ఈ నెల చివరి వరకూ పౌర విమానాలను అనుమతించబోమని పేర్కొంది.

**ప్రజల్లోకి యూఏఈ పాలకులు**

ఇరాన్ దాడుల్లో యూఏఈలోని పలు భవనాలు ధ్వంసం కావడంతో అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వారిలో ధైర్యం నింపేందుకు యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్, దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ అల్ మక్తుమ్, ఇతర సీనియర్ అధికారులు సోమవారం దుబాయ్‌లోని మాల్స్, ఇతర ప్రదేశాల్లో కలియదిరిగారు.

**టెహ్రాన్‌లో బీభత్సం**

టెహ్రాన్‌లోని అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. సుప్రీం లీడర్‌ను ఎన్నుకునేందుకు ఓటింగ్ నిర్వహించాల్సిన అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ కార్యాలయమైన 'ఖోం' భవనంపై అమెరికా–ఇజ్రాయెల్ దాడులు చేశాయి. ఆ భవనం పూర్తిగా ధ్వంసమైంది. ఆ సమయంలో భవనంలో ఎవరున్నారనేది తెలియలేదు.

# విజయవాడ - విశాఖపట్నం మధ్య బుల్లెట్ రైల్ కారిడార్

-మొదటిపేజీ తరువాయి

మూడు ఉన్నాయి. ఇప్పుడు విజయవాడ–విశాఖపట్నం మధ్య కూడా మరో హైస్పీడ్ రైల్ కారిడార్ నిర్మించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. 350 కి.మీ. ఉండే ఈ కారిడార్ ఏలూరు, రాజమహేంద్రవరం, కాకినాడ మీదుగా వెళ్లేలా చూడనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే గరిష్ఠంగా గంటకు 320 కి.మీ. వేగంతో బుల్లెట్ రైళ్లు రెండు నగరాల మధ్య పరుగులు పెడతాయి. అయితే ఈ కారిడార్ అమరావతి–విజయవాడ–విశాఖపట్నం మధ్య ఉండేలా చూస్తే.. హైదరాబాద్–అమరావతి–చెన్నై కారిడార్‌కు అనుసంధానం అయినట్లు అవుతుంది.

## విజయవాడ–కర్నూలు మధ్య ఇంటర్ సిటీ రవాణా కోసం..

విజయవాడ–కర్నూలు మధ్య ప్రస్తుతం నేరుగా నడిచే రైళ్లు లేవు. డోన్‌లో గానీ, నంద్యాలలో గానీ దిగి కర్నూలుకు మరో రైలులో వెళ్లాల్సి ఉంటోంది. ఇప్పుడు ఈ రెండు నగరాల మధ్య సెమీ హైస్పీడ్ రైల్ కారిడార్ నిర్మించాలని రైల్వేశాఖ ప్రతిపాదించింది. గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, కంభం, నంద్యాల మీదుగా మొత్తం 350 కి.మీ. మేర ఈ లైన్ నిర్మించాలనుకుంటోంది. సెమీ హైస్పీడ్ కారిడార్‌లో రైళ్లు గరిష్ఠంగా గంటకు 220 కి.మీ. వేగంతో ప్రయాణిస్తాయి. భవిష్యత్‌లో ఇది అందుబాటులోకి వస్తే.. విజయవాడ నుంచి కర్నూలుకు 2 గంటల్లో చేరుకునే అవకాశం ఉంటుంది.

**మాచర్ల నుంచి గద్వాల్ వరకు..**

పల్నాడు జిల్లా మాచర్ల నుంచి తెలంగాణలోని గద్వాల్ వరకు 184 కి.మీ. కొత్త లైన్‌కు ప్రతిపాదనలు పంపారు. తెలంగాణ, కర్ణాటక వైపు నుంచి ఏపీలోని నౌకాశ్రయాలకు అనుసంధానం కల్పించేందుకు వీలుగా ఈ రైల్వే లైన్ కీలకంగా ఉంటుంది.
నెల్లూరు నుంచి రాజంపేటకు 120 కి.మీ. రైల్వే లైన్ నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదించారు. ప్రస్తుతం నెల్లూరు నుంచి రాజంపేట, కడపవైపు రైలులో వెళ్లాలంటే రేణిగుంట, రైల్వేకోడూరు మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. దీనికి బదులు నేరుగా నెల్లూరు నుంచి రాజంపేటకు రైల్వేలైన్ ఉండేలా చూడాలని భావిస్తున్నారు.
సామర్లకోట నుంచి చింతూరుకు 150 కి.మీ. కొత్త లైన్ నిర్మించేలా ప్రతిపాదించారు.
కళ్యాణదుర్గం నుంచి అనంతపురానికి 58 కి.మీ. కొత్త లైన్ నిర్మించేందుకు ప్రతిపాదించారు. ఇప్పటికే రాయదుర్గం–కళ్యాణదుర్గం మధ్య రైల్వేలైన్ ఉంది. కొత్తది నిర్మిస్తే రాయదుర్గం నుంచి అనంతపురానికి రైల్వే లైన్ అందుబాటులోకి వస్తుంది.
గూడూరు నుంచి దుగరాజపట్నం వద్ద నిర్మించే పోర్టుకు రైల్వే లైన్ నిర్మాణం కోసం సర్వే చేసేందుకు ప్రతిపాదించారు. దీనికి 2016లోనే డీపీఆర్ రూపొందించారు. అయితే ఇది గిట్టుబాటు కాదంటూ అప్పట్లో పక్కనపెట్టారు. ఇప్పుడు దుగరాజపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టు, షిప్ బిల్డింగ్ యూనిట్ నిర్మాణ ప్రతిపాదనలు ఉండటంతో.. రైల్వే లైన్ కోసం మళ్లీ సర్వేచేసి, ప్రతిపాదనలు పంపాలని భావిస్తున్నారు.
శ్రీశైల మల్లన్న పుణ్యక్షేత్రానికి రైల్వే లైన్ నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదించారు.
హైదరాబాద్ నుంచి శ్రీశైలం మీదుగా మార్కాపురం వరకు 290 కి.మీ. మేర కొత్త లైన్ నిర్మించేందుకు ప్రతిపాదించారు.
దీనివల్ల అటు హైదరాబాద్ నుంచి, ఇటు మార్కాపురం వైపు నుంచి శ్రీశైలానికి రైలు మార్గం అందుబాటులోకి వస్తుంది.

# అగ్రరాజ్యంలో ఆదివాసీల దుస్థితి .. నేటికీ అందని మంచినీరు

### మూడో వంతు నవాజో తెగ ప్రజలకు నేటికీ అందని తాగునీరు

### నీటి కోసం మైళ్ల దూరం ప్రయాణం, వేల డాలర్ల ఖర్చు

### 5 బిలియన్ డాలర్ల నీటి హక్కుల బిల్లు కోసం గిరిజన నేతల పోరాటం

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికాలో కొన్ని ఆదివాసీ తెగల ప్రజలు ఇప్పటికీ దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారన్న వాస్తవం వెలుగులోకి వచ్చింది. తాగే నీటి కోసం మైళ్ల దూరం వెళ్లడం, శిథిలావస్థకు చేరిన సాగునీటి వ్యవస్థలపై ఆధారపడటం వంటి సమస్యలతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూఎస్ సెనేట్ కమిటీ సమావేశంలో గిరిజన నాయకులు తమ దుస్థితిని వివరించి, ప్రపంచం దృష్టిని ఆకర్షించారు.అమెరికాలోనే అతిపెద్ద ఆదివాసీ తెగ అయిన నవాజో నేషన్‌కు చెందిన మూడో వంతు కుటుంబాలకు ఇప్పటికీ ఇళ్లకు నీటి సరఫరా లేదని ఆ తెగ అధ్యక్షుడు డాక్టర్ బూ నైగ్రెన్ ఆవేదన వ్యక్తం చేశారు. 'నేను కూడా నీటి సరఫరా లేని ఇంట్లోనే పెరిగాను. మా ప్రజలు సుమారు 30 మైళ్ల దూరం కష్టమైన మట్టి రోడ్లపై ప్రయాణించి నీళ్లు తెచ్చుకుంటున్నారు' అని ఆయన తెలిపారు. ఇలా నీళ్లు తెచ్చుకుంటున్న కుటుంబాలు, పట్టణ వినియోగదారులతో పోలిస్తే వేల డాలర్లు అధికంగా ఖర్చు చేస్తున్నాయని ఆయన వివరించారు. హోపి తెగలోనూ దాదాపు 30 శాతం మందికి ఇదే పరిస్థితి ఉందని ఆ తెగ ఛైర్మన్ తెలిపారు.



ఈశాన్య అరిజోనాలోని గిరిజనుల కోసం ప్రతిపాదించిన 5 బిలియన్ డాలర్ల నీటి హక్కుల పరిష్కార బిల్లుపై ప్రధానంగా దృష్టి సారించింది. ఈశాన్య భారత నీటి హక్కుల పరిష్కార చట్టానికి కాంగ్రెస్ ఆమోదం కోసం గిరిజన నాయకులు ఇటీవలే వాషింగ్టన్‌లో అధికారులతో సమావేశమయ్యారు. ఈ బిల్లు ఆమోదం పొందితే సురక్షితమైన తాగునీటి ప్రాజెక్టులు చేపట్టవచ్చని అంతర్గత వ్యవహారాల శాఖ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు, మోంటానాలోని క్రో తెగ ఒక బొగ్గు గని మూసివేతతో 95 శాతం ఆదాయాన్ని కోల్పోయి ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. ఈ బిల్లు కాంగ్రెస్ ఆమోదం కోసం ఎదురుచూస్తుండగా, గిరిజన సంఘాలు మాత్రం తమ బతుకులు మారతాయని ఆశతో ఉన్నాయి.

# 2028 డిసెంబరు నాటికి అన్ని గ్రామాలకూ రోడ్లు, తాగునీరు

-మొదటిపేజీ తరువాయి

పనుల ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన మ్యాజిక్ డ్రెయిన్ల పనుల గురించి పవన్‌కల్యాణ్ సీఎంకు వివరించారు. అన్ని పంచాయతీల్లోనూ ఈ తరహా డ్రెయిన్లు నిర్మించి పారిశుద్ధ్య నిర్వహణను పకడ్బందీగా చేయవచ్చని పేర్కొన్నారు. వేసవిలో నీటిపారుదలశాఖ పరిధిలోని డ్రెయిన్లలో పూడిక తీత పనులు చేపట్టి రైతులు పంటలు వేసే లోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అటవీశాఖ చేపట్టిన హనుమాన్ ప్రాజెక్టు వివరాలనూ సీఎంకు తెలియజేశారు.

# చర్చిద్దామన్నారు.. కానీ ఆలస్యమైందని చెప్పాను

-మొదటిపేజీ తరువాయి

ఆలస్యమైందని చెప్పినట్టు పేర్కొన్నారు. ఇరాన్ నాయకత్వంతోపాటు ఆ దేశ గగనతల రక్షణ, వాయుసేన, నౌకాదళ వ్యవస్థలన్నీ తుడిచిపెట్టుకుపోయినట్టు తెలిపారు. ఈ మేరకు సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు.వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో వచ్చిన ఓ కథనాన్ని ట్రంప్ ఖండించారు. ఆ పత్రిక అభిప్రాయంతో ఏకీభవించడం లేదన్నారు. అమెరికా ఆయుధ నిల్వలు తక్కువగా ఉన్నాయని, ఎక్కువ కాలం యుద్ధం కొనసాగితే అవి నిండుకునే ప్రమాదం ఉందన్న వార్తలను అధ్యక్షుడు తోసిపుచ్చారు. మధ్యస్థ, ఉన్నతస్థాయి ఆయుధాలు అపరిమిత సంఖ్యలో ఉన్నాయని, అవి చాలా శక్తిమంతమైనవన్నారు.

# రాజ్యసభకు నితిన్ నబీన్

-మొదటిపేజీ తరువాయి

జోగెన్ మోహన్, తెరాశ్ గోవాలా (అస్సాం), మన్మోహన్ సామల్, సుజీత్ కుమార్ (ఒడిశా), నితిన్ నబీన్, శివేశ్ కుమార్ (బిహార్), సంజయ్ భాటియా (హరియాణా)ల పేర్లు ఉన్నాయి. అభ్యర్థుల పేర్లను పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ ఆమోదించిందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ తెలిపారు. ఈ 9 స్థానాల్లో భాజపా అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం కావడం ఖాయంగా కనిపిస్తోంది. భాజపా 12వ జాతీయ అధ్యక్షుడిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎంపికైన నితిన్ నబీన్ ప్రస్తుతం బిహార్‌లోని బాంకీపుర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. మొత్తం 10 రాష్ట్రాల్లో ఖాళీ కానున్న 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహించి, అదేరోజు ఫలితాలు వెల్లడిస్తారు. మహారాష్ట్ర (7 స్థానాలు), ఒడిశా (4), తెలంగాణ (2), తమిళనాడు (6), ఛత్తీస్‌గఢ్ (2), పశ్చిమ బెంగాల్ (5), అస్సాం (3), హరియాణా (2), హిమాచల్ ప్రదేశ్ (1), బిహార్ (5) రాష్ట్రాల్లో జరగనున్న ఈ ఎన్నికలకు గురువారం లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది.

# భారత్ కు ఆయిల్ సరఫరా చేసేందుకు సిద్దంగా ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి

తమ దగ్గర ఉన్నాయని మిడిల్ ఈస్ట్ లో పెరుగుతున్న సైనిక సంఘర్షణ మధ్య స్వల్పకాలికచమురు సరఫరా అడ్డంకులనుంచి దేశాన్ని కాపాడుతుందని భారత్? చెప్పడంతో రష్యా ఈ హామీ ఇచ్చింది. భారత్? కు ముడి చమురు, పెట్రోలియం గ్యాస్? దిగుమతులన్నీ సగానిప హర్మజ్? జలసంధి నుంచి రవాణ అవుతాయి.ఇరాన్? పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఈ సంధిని ద్వారా చమురు రవాణా అంతరాయం ఏర్పడింది. హోర్ముజ్? జలసంధి గుండా షిప్పింగ్ ను అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. బీమా సంస్థల కవరేజ్ ని ఉపసంహరించుకుంది. ఇది ఆయిల్ షిప్‌కదలికలను ప్రభావితం చేసింది. ప్రస్తుతం మనదేశంలో 25 రోజులకు సరిపడా ముడి చమురు, ఇంధన నిల్వలు మాత్రమే ఉన్నాయి. అదనపు బఫర్? లలో వాణిజ్యనిల్వలు, మంగళూరు, పాదూర్?, విశాఖపట్నం దగ్గర వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు మొత్తం కలిపి దాదాపు 100 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉంది. చమురు సరఫరా ఆగిపోతే ఈ నిల్వలు 40నుంచి 45 రోజుల దిగుమతులను కవర్?చేయొచ్చు. మిడిల్ ఈస్ట్ లో ఏర్పడిన ఉద్రిక్తతల క్రమంలో చమురు సమస్యను ఎదుర్కొనేందుకు ముడి చమురు, పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ వంటి కీలకమైన పెట్రోలియం ఉత్పత్తుల నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్? సింగ్ పూరి తెలిపారు.

# 10.30 గంటలపాటు శ్రీవారి ఆలయం మూసివేత

-మొదటిపేజీ తరువాయి

చంద్రగ్రహణం ఉన్న కారణంగా ముందుగా నిర్ణయించిన ప్రకారం ఉదయం 9 గంటలకు ఆలయ తలుపులు మూసివేశారు. ఉదయం వరకు క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులందరి దర్శనాలు పూర్తయ్యాక ఆలయ ద్వారాలు మూసివేసినట్లు తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి చెప్పారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం, లడ్డూ విక్రయ కేంద్రాలు సైతం మూతపడటంతో భక్తులకు ముందుగా సిద్ధం చేసిన పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. వంటశాల శుద్ధి చేశాక రాత్రి 8.30 గంటల నుంచి అన్నప్రసాద వితరణ పూర్తిస్థాయిలో ప్రారంభమైంది. లడ్డూ కౌంటర్లు కూడా పునఃప్రారంభమయ్యాయి. తితిదే సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ ఇతర అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## తెల్లవారుజామున అంగన్‌వాడీల అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, అంగన్‌వాడీల మధ్య తోపులాటలు జరగళిడంతో ఉద్రిక్తత ఏర్పడింది. నిరసనకారులను అరెస్టులు చేసి ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాలకు తరలించారు. పోలీసుల చర్యలను వివిధ సంఘాల నాయకులు ఖండించారు. శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న వారిని అరెస్టు చేయడం సరికాదని.. వెంటనే వారిని విడుదల చేయాలని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బేబీరాణి, సుబ్బరావమ్మ, జ్యోతి, భారతి, గీతా, కె.పోలారీ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులు దారుణం: తెల్లవారుజామున నిద్రమత్తులో ఉన్న అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె ధర్నా చౌక్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. నేడు దానికి విరుద్ధంగా వ్యవహరించడం తగదన్నారు. ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా చౌక్‌లో నిరసనలు చేపడుతున్న నాయకుల పట్ల పోలీసులు అమానుషంగా వ్యవహరించడం సరికాదని టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మరీదు ప్రసాదబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.


# ప్రభుత్వ రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాల పంపిణీ ఎమ్మెల్యే యార్లగడ్డ






**గన్నవరం, పెన్ సత్తా, మార్చి 03:** రూరల్ మండలం పి.నైనవరం గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏపీ రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కేవలం తన ప్రచారం కోసం రైతుల పాస్ పుస్తకాల పై తన ఫోటోను ముద్రించుకున్నారని, అది ఆయన చేసిన పెద్ద తప్పని మండి పడ్డారు. 19 మంది ముఖ్యమంత్రులు, చివరకు బ్రిటీష్ కాలంలో భూ హక్కుల కోసం కృషి చేసిన థామస్ మన్రో లాంటి వారికి కూడా రాని ఇటువంటి ఆలోచన జగన్ రెడ్డి కి వచ్చిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ తప్పును సరిదిద్దుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు తిరిగి ప్రభుత్వ రాజముద్ర, వెనుక భాగంలో తెలుగు తల్లి చిత్రంతో కూడిన గౌరవ ప్రదమైన పాస్ పుస్తకాలను అందిస్తోందని తెలిపారు. పి.నైనవరం గ్రామంలో మొత్తం 467 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రస్తుతానికి 455 మందికి భూ సరిహద్దుల మ్యాప్ లతో కూడిన కొత్త పుస్తకాలు పంపిణీ చేశామని అన్నారు. మిగిలిన రైతులకు కూడా రీ-సర్వే పూర్తి చేసి త్వరలోనే అందిస్తామన్నారు. విజయవాడ రూరల్ పరిధి లోని 9 గ్రామాల కోసం రామవరప్పాడు లో సర్కిల్ కార్యాలయం కోసం ఒక ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డీసీపీ, ఎంఆర్ఓలను కోరానని, స్థలం గుర్తింపు కాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. నియోజకవర్గం లోని 9 గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి వీటిని విజయవాడ నగరపాలక సంస్థ లో విలీనం చేయడం ఒక్కటే మార్గమని, ఆ దిశగా కచ్చితంగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. నైనవరంలో కృష్ణ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసర మైన 10 ఎకరాల భూమి కేటాయింపు పై ఉన్న అడ్డంకులను తొలగించాలని ఎంఆర్ఓను ఆదేశించారు. భూమి అప్పగించగానే ఇక్కడ పీజీ సెంటర్ ప్రారంభించడానికి కృష్ణా యూనివర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గం లోని పీహెచ్‌సీ సెంటర్లలో బ్లడ్ టెస్టులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, పి. నైనవరం గ్రామ టిడిపి అధ్యక్షులు బెజవాడ రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి గుజ్జర్లపూడి బాబురావు, యూనిట్ ఇంచార్జి షేక్ నబి, టిడిపి నాయకులు సాతులూరి కోటేశ్వరరావు, దావు హనుమంతరావు, బోనిగే వెంకటేశ్వర రావు, చప్పిడి రమేష్, నాగరాజు, పట్టపు వెంకటేశ్వర రావు, పోకల చిన్నబాబు, మొతుకూరి వీరయ్య, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేతుగ్రస్త చంద్రగ్రహణం కారణంగా ఆలయం మూసివేత.



**నక్కపల్లి, పెన్ సత్తా, మార్చి 03:** మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతం పై స్వయంభుగా వేంచేసియున్న, తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ దేవాలయ మైన కల్కి వెంకటేశ్వర స్వామి ఆలయం కేతుగ్రస్త చంద్రగ్రహణం కారణంగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసివేయడం జరిగింది.

స్వామివారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవములు ఉన్నప్పటికీ చంద్రగ్రహణ కారణంగా మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసివేసి తిరిగి రాత్రి 8 గంటలకు తెరవడం జరుగుతుందని ప్రధానార్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు తెలిపారు. ఆలయం తెరిచిన తర్వాత శుద్ధి పుణ్యాహవాచన కార్యక్రమం నిర్వహించి తర్వాత వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా డోలా ఉత్సవము,(అద్దపు సేవ) అనంతరము రథోత్సవము, చోర సంవాదము, తదుపరి ఆలయంలో లక్ష్మీ సంవాదం నిత్య సేవా కాలములు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

# అంగరంగ వైభవంగా అప్పన్న డోలోత్సవం భక్తకోటి పరవశం




**సింహాచలం, పెన్ సత్తా, మార్చి 03:** ఫాల్గుణ పౌర్ణమిని పురస్కరించు కొని నేడు సింహాచలం కొండపై వెలసిన వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో డోలోత్సవం, వసంతోత్సవం, గ్రామ తిరువీధి ఉత్సవం కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించ బడినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే డోలోత్సవాన్ని ఈ సంవత్సరం కూడా ఆలయ ఈవో జె. వెంకటరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున ఆలయ అర్చక స్వాములు స్వామి ఉత్సవ మూర్తి ప్రతినిధి గోవిందరాజు స్వామి కి సర్వాలంకరణలతో శోభాయమానంగా అలంకరణ నిర్వహించారు. ఉదయం సుమారు 4.00 గంటలకు మెట్ల మార్గం ద్వారా స్వామి ని నాదస్వర వేదమంత్రాల నడుమ కొండ దిగువకు తీసుకువచ్చి, పుష్కరిణి సత్రం లోని ఉద్యానవన మండపంలో డోలోత్సవం, వసంతోత్సవం తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. తొలి పావంచ వద్ద ఆలయ ఈవో, డీఈఓ, సహాయ కార్యనిర్వహణాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు స్వామివారినీ దర్శించుకుని ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారు తన సహోదరి ఆలయ మైన పైడితల్లి అమ్మవారి ఆలయం, సింహాచలంకు విచ్చేసి గ్రామ సంప్రదాయం ప్రకారం స్వామివారి కి విశ్వక్సేన ఆరాధన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ సారాంశాన్ని స్థానాచార్యులు టి.పీ. రాజగోపాలాచార్యులు భక్తులకు వివరించారు. భక్తులకు వడపప్పు, పానకం, తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది.

**మూతపడ్డ సింహాచలం ఆలయం.**

స్వామివారి నిశ్చితార్థ ఘట్టం ఖరారు కావడంతో భక్తులు పరస్పరం రంగులు చల్లుకొని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. గ్రామంలో స్వామివారి తిరువీధి, శోభాయాత్ర మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య కన్నుల పండువగా సాగాయి.

ఆలయ అర్చక వర్గాలు ఉత్సవాలను కళ్లకు కట్టినట్లుగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొంది పరవశించారు.

అనంతరం స్వామివారు సుమారు 8.00 గంటలకు తిరిగి సింహగిరికి చేరుకున్నారు. నేడు ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా గ్రస్తోదయ చంద్రగ్రహణం ఉన్నందున ఆగమశాస్త్ర నియమాల ప్రకారం విధివిధానాలు పాటించారు.


ఉదయం 6.00 గంటల నుండి గ్రామ తిరువీధి ఉత్సవం నిర్వహించి, ప్రధాన మూడు వీధులలో శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు.

ఉదయం 8.00 గంటలకు ఆలయ కవాట బంధనం (ద్వారాల మూసివేత) నిర్వహించారు. ఈ రోజు సుప్రభాత సేవతో సహా అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయబడ్డాయి. ఈ డోలోత్సవాన్ని స్థానికులు భక్తితో బొట్టె నడుగు పున్నమి గా పిలుచుకుంటారని ఆలయ స్థానాచార్యులు తెలియజేశారు.

నేటి కార్యక్రమాలలో ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై, ఈ పవిత్ర ఉత్సవాన్ని అత్యంత భక్తి భావంతో విజయవంతంగా నిర్వహించారు. అనంతరం సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయం మంగళవారం చంద్రగ్రహాణం సందర్భంగా ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయం తలుపులు మూసివేశారు. గ్రహణం సందర్భంగా ఈరోజు ఆలయంలో అర్జీత సేవలు, దర్శనాలు రద్దు చేశారు. గ్రహణం అనంతరం సంప్రోక్షణ చేసి తిరిగి బుధవారం భక్తులకు దర్శనాలకు అనుమతి కల్పిస్తారు.

# జీవీఎంసీ 10 వార్డుల్లో 200 కోట్లతో అభివృద్ధి పనులు.

మేయర్ శ్రీనివాసరావుతో కలిసి, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శంకుస్థాపనలు




**పెందుర్తి, పెన్ సత్తా, మార్చి 03:** నియోజకవర్గం పరిధి లోని జీవీఎంసీ 10 వార్డుల్లో గత ఎనిమిది నెలల కాలం లోనే 200 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 77 వ వార్డులో స్థానిక కార్పొరేటర్ బుట్ట సూర్య కుమారి ఆధ్వర్యంలో పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 77 వ వార్డులో పిట్టవానిపాలెం, ఇస్లాంపేట, మస్కాంతొడ్డి, మర దాసరి పేట, గొలుసువానిపాలెం, లక్ష్మీ నగర్, పిలకవానిపాలెం, నక్కవానిపాలెం తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు 7.5 కోట్లతో చేపట్టిన సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మంగళవారం ఉదయం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారుద్యం లోని కూటమి ప్రభుత్వానికి, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వానికి అభివృద్ధిలో తేడాను గుర్తించాలని ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అటు సంక్షేమం ఇటు అభివృద్ధిని సమపాలల్లో అమలు చేస్తూ ప్రజా రంజక పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు. పెందుర్తి నియోజకవర్గానికి చెందిన పీలా శ్రీనివాసరావు మేయర్ కావడం పెందుర్తి నియోజకవర్గ ప్రజల అదృష్టమని, ఇతరులు అసూయపడేలా పెందుర్తి నియోజకవర్గానికి నిధులు కేటాయిస్తున్నారని కొనియాడారు. నగరంలో రోడ్లు ఉన్నందున, విలీన గ్రామాల్లో రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి మళ్లీ మీ ముందుకు వస్తామని ఎమ్మెల్యే రమేష్ బాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అగనంపూడి జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ, స్థానిక జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు కాకి బాబు, తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు మంత్రి రవి, ఉపాధ్యక్షులు నక్క శ్రీనివాస్ రావు, బిజెపి పార్టీ మహిళా అధ్యక్షురాలు సరస్వతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల అచల నాయుడు, చౌడిపల్లి పరదేశి, కొండబాబు, పిట్ట కనక రెడ్డి, శంకర్రావు, చిట్టి బాబు, పైడి రెడ్డి, నొక రెడ్డి, రమణ మొదలగు పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 77 వ వార్డు ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# సుమారు 2 కోట్ల 57లక్షల. 50 వేల రూపలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన

కూటమి నాయకులతో కలిసి పాల్గొన్న కొణతాల.



**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 03:** నియోజకవర్గం లోని, అనకాపల్లి మండలంలో సుమారు 2 కోట్ల 57 లక్షల. 50 వేల రూపాయలతో

మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సారథ్యంలో మాజీ శాసనసభ్యులు, ఏపీయుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మామిడిపాలెం గ్రామంలో 1 కోటి 47.లక్షల 50 వేల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్షణా నిధులతో నూతన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ గ్రామ పంచాయతీ నిధులతో నూతన సచివాలయం, ఎస్సీ కాలనీలో పార్కు ప్రారంభోత్సవం చేశారు.

తగరంపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ తగరంపూడి ఉత్తమ గ్రామ పంచాయతీ అభివృద్ధి నిధులు 1 కోటి 10 లక్షలు రూపాయలతో పలు అభివృద్ధి పనుల్లో భాగంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీష్, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, మండల టిడిపి అధ్యక్షులు కర్రి బాబి, ప్రభుత్వ అధికారులు, ఏఈ, స్కూల్ ఉపాధ్యాయులు, సచివాలయం ఉద్యోగులు, మండలం కూటమి నాయకులు పాల్గొన్నారు.


## వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం.





**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 03:** పట్టణం దేమునిగుమ్మం వెంకటేశ్వర స్వామి దేవస్థానములో ఆలయంలో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, పులకండం గిరిబాబు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, హోమం, పూర్ణహౌతి, ధ్వజావ రోహణం, స్వామివారి బేడాసేవ, గీతా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్య నిర్వహణ అధికారి కె చంద్ర తేజ, అర్చకులు పులకండం ప్రసాద్ బాబు, పులకండం రాజేష్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోళి మురళి, సిహెచ్ నూకరాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా అమ్మవారి ఆలయం మూసివేత



**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 03:**
ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెంలో వెలిసిన నూకంబిక అమ్మవారి దేవస్థానం పాల్గొణమాసం పౌర్ణమి మంగళవారం సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా అమ్మవారి ఆలయం ప్రత్యేక పూజలు చేసి ఆలయాన్ని మూసివేశారు. తిరిగి చంద్రగ్రహణం అనంతరం ఆలయ శుభ్రపరచి సంప్రోక్షం చేసిన తర్వాత బుధవారం ఉదయం నుండి అమ్మవారి దర్శనాలు ఉంటాయని
దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ తెలియజేశారు.

## నరసరావుపేట మెప్మా స్కామ్ లో అరెస్టులు.

- నకిలీ గ్రూపులు సృష్టించి తొమ్మిది కోట్ల రూపాయలు కొట్టేసారని ఫిర్యాదు.
- స్కామ్ పై విచారించాలని జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అఖిల ఫిర్యాదు.



**నరసరావుపేట, పెన్ సత్తా, మార్చి 03:** అఖిల ఫిర్యాదుతో ఇటీవల ఎనిమిది మంది మెప్మా ఉద్యోగుల పై కేసులు నమోదు చేసిన 1 టౌన్ సీఐ ఫిరోజ్. దీని పై సీఐ ఫిరోజ్ పత్రికలవారికి వివరాలు తెలియజేసారు. ఈ కేసులో ఏ 5 నిందితురాలు గుడికందుల భూ దేవి ని అరెస్ట్ చేసి, కోర్టులో పోలీసులు హాజరు పరిచడం జరిగిందన్నారు. మెప్మా సీఓ గుడికందుల భూ దేవి కి నరసరావుపేట కోర్టు రిమాండ్ విధించింది. నకిలీ గ్రూపులు సృష్టించి వివిధ బ్యాంకుల నుండి కోట్ల రూపాయల నగదును కొట్టేసిన గ్యాంగ్. నిందితులకు పలువురు బ్యాంకు సిబ్బంది సహకరించినట్లు ఉన్నతాధికారులు గుర్తించడం జరిగింది అన్నారు. స్కామ్ లో పాత్ర ఉన్న మిగిలిన ఉద్యోగులను త్వరలో అరెస్ట్ చేసే అవకాశం ఉంది అని సీఐ ఫిరోజ్ తెలియజేసారు.

# మహిళా శక్తికి వందనం - జిల్లాలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.









**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 03:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారత, ఆరోగ్యం, సామాజిక బాధ్యత పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ప్రజల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవగాహన సదస్సులు విజయవంతంగా జరిగాయి.

నక్కపల్లి: నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాస రావు పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ మురళి, ఎస్సైలు సన్నీ బాబు, సాహిబా అంజుమ్ రాహుల్ లాపరో స్కోపీ హాస్పిటల్ (తుని), మదర్ బ్లడ్ సెంటర్ సహకారంతో భారీ రక్తదాన శిబిరం, ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

అనకాపల్లి టౌన్: డీఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట నారాయణ, ఎస్సై వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హాస్పిటల్ వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో పెద్ద సంఖ్యలో మహిళా సిబ్బంది, జీఎంఎస్కే లు పాల్గొన్నారు.

నర్సీపట్నం: నర్సీపట్నం టౌన్ ఇన్‌స్పెక్టర్ గఫూర్, ఎస్సై ఉమా మహేశ్వర రావు ఎస్సీ బాలికల హాస్టల్‌లో మహిళా భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు.

యలమంచిలి: యలమంచిలి సిహెచ్సి వద్ద టౌన్, రూరల్ ఎస్సైలు సావిత్రి, ఉపేంద్ర ఆధ్వర్యంలో మహిళా సిబ్బందికి, ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

అచ్యుతాపురం: పవన్ సాయి హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో అచ్యుతాపురం పోలీస్ స్టేషన్‌లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో డబ్ల్యూ.ఎస్సై పోషణ గౌరి పాల్గొన్నారు.

కోటవురట్ల: కోటవురట్ల సిహెచ్సి వద్ద ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందికి, ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా
సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, మహిళల భద్రత, ఆరోగ్యమే లక్ష్యంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నాం అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. కేవలం రక్షణ కల్పించడమే కాకుండా, వారి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో వారిని భాగస్వామ్యం చేయడం అభినందనీయం. మహిళా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు సేవా దృక్పథంతో ఈ రక్తదాన శిబిరాల్లో పాల్గొనడం గర్వకారణం. ప్రతి మహిళా శక్తివంతురాలిగా, ఆరోగ్యవంతురాలిగా ఎదగాలన్నదే మా ఆకాంక్ష అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మహిళా పోలీసులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్త పరీక్షలు చేయించు కోవడంతో పాటు, అవసరమైన వారికి ప్రాణదానం చేసేందుకు రక్తదానం కూడా చేశారు.

# ఘనంగా ఉపమాక వెంకన్న చక్రవారి స్నానం









- రాజాధిరాజ వాహనంపై ఊరేగింపు
- సాగర జలాలతో అభిషేకం

**నక్కపల్లి, పెన్ సత్తా, మార్చి 03 :** ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా వెంకటేశ్వర స్వామి చక్రవారి స్నానం మంగళవారం ఘనంగా జరిగింది. వెంకటేశ్వర స్వామి వారు అత్తవారింటికి( సముద్రుడు) వెళ్లే సన్నివేశాన్ని చక్రవారి స్నానంగా పిలుస్తారు. స్వామివారి కల్యాణం అనంతరం పౌర్ణమి రోజున శ్రీదేవి భూదేవి సమేతుడైన వెంకటేశ్వర స్వామిని రాజాధిరాజ వాహనంపై ఆలయానికి సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజయ్యపేట సముద్రతీరానికి ఊరేగిస్తూ తీసుకువెళ్లారు. ఈ క్రమంలో స్వామివారి వాహనాన్ని వైయస్సార్సీపి నాయకులు వీసం రామకృష్ణ, చిక్కాల రామారావు, సీరం నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ వీసం నానాజీ తదితరులు స్వామివారి పల్లకిని మోసారు. సముద్ర తీరం వద్ద స్వామివారి ఉత్సవమూర్తులను ఉంచి చక్ర పెరుమాళ్లను సముద్రంలో స్నానం చేయించి సముద్ర జలాలను తీసుకొచ్చారు. ఆ పవిత్ర జలాలతో స్వామివారిని ప్రత్యేకంగా అభిషేకించారు. ప్రతి ఏటా సాయంకాల సమయంలో జరిగే చక్రవారి స్నానం చంద్రగ్రహణం కారణంగా ఉదయం 6 గంటలకే ప్రారంభించారు. దీనిలో భాగంగా ఉదయం ఆలయం వద్ద విశ్వక్సేన పూజ, పుణ్యా వచనం, చూర్ణోత్సవం నిర్వహించారు. హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను కూడా ఉదయమే పూర్తి చేశారు. అనంతరం సముద్ర తీరానికి తీసుకువెళ్లి సాగర్ జలాలతో అభిషేకం, తిరు వారాధన, స్వప్న తిరుమంజనం, నాలాయిర సేవా కాలంలో ఆరాధన, ప్రసాద్ నివేదన కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారితో పాటు పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పుణ్య స్నానాలు ఆచరించారు. స్వామితో పాటు సాగరంలో స్నానమాచరిస్తే సకల పాపాలు నశిస్తాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమానికి సీఐ మురళి, ఎస్ ఐ సన్ని బాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# టమాటా రైతు కంట కన్నీరు పతనమైన టమాటా ధర..!

- దేవరాపల్లిలో కిలో టమాటా ధర రెండు రూపాయలే.
- ధర లేక రోడ్డుపై పార బోసిన టమోట రైతులు.
- ప్రభుత్వమే కోనుగోలు చేయాలి సిపిఎం డిమాండ్.



**దేవరాపల్లి/అనకాపల్లి జిల్లా పెన్ సత్తా, మార్చి 03** :దేవరాపల్లి హోల్సేల్ కాయగూరలు మార్కెట్లో టమాటా ధర పతనమైయిందని టమాటా ధర రోజు రోజుకు తగ్గి పోవడంతో రైతులు నిరాశ చెంది మంగళవారం మార్కెట్ కి తీసు కొచ్చిన టమోటాలను రోడ్డు పైనే పార బోసి వెనుతిరిగారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు, ఒక్కసారిగా కిలో టమోటా రెండు రూపాయిలకి ధర పలకడంతో చేసే దేమీ లేక రైతులు దిక్కుతోచని స్తితిలో రోడ్డుపై పార బోసి వెళ్ళిపో యారని తెలిపారు మండలం లోని పలు గ్రామాలనుండి ఇతర మండలాలు నుండి రైతులు విస్తారంగా టమాటాతో పాటు ఇతర కాయగూరలు పంటను పండిస్తున్నారని తెలిపారు పంటలు ఆశాజనకంగా ఉండడంతో రైతు ఆనందం వ్యక్తం చేశారని. ఈపంటను మార్కెట్ కి తరలించే సమయానికి దళారి వ్యాపారులు ఓక్కటై సిండికేట్ గా ఎర్పడి రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు ధర ఒక్క సారిగా తగ్గించే యడంతో రైతుల ఆశలు నిరాశలు అయ్యాయని తెలిపారు. కనీసం ప్రభుత్వ గిట్టుబాటు ధర ఇచ్చే విదంగా చర్యలు తీసుకోక పోవడం అన్యాయమని అన్నారు దేవరాపల్లి కాయగూరలు మార్కెట్ కు 50 ఎళ్ళు చరిత్ర ఉందని తెలిపారు ఒక ప్పుడు ఇక్కడ పండించే వంకాయి ఇతర కాయ గూరలకు భరంపురం ఒరిస్సా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అయ్యేవని అన్నారు రానురాను దళారి వ్యాపారులు బెడద ఎక్కువగా ఉండటం ఒక పక్క రెండవ ప్రక్కన ప్రభుత్వం మార్కెట్ ను గురించి కోల్ట్ స్టోరేజ్ వంటి సౌకర్యం కల్పించక పోవడం ఎండైన వానలు అయిన పసువులు కన్న అద్వాన్నంగా రోడ్డు పైనె నిలబడి ఉండటం జరుగుతుందని తెలిపారు మేజర్ పంచాయతీ అయిన లక్ష లాది రూపాయలు అశీళ్ళు వసూళు ్ళ చేస్తున్న కనీసం రైతులకు మంచినీళ్లు సౌకర్యం అయిన కల్పించక పోవడం దుర్మార్గ మన్నారు ప్రభుత్వ వెంటనే స్పందించాలని ఈప్రాంతంలో కాయ గూరల రైతులను మార్కెట్ ను ప్రొత్స హించాలని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కోనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోల్ట్ స్టోరేజిని ఎర్పాటు చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మార్చి 03 :**భద్రాచలం ఐటిడిఏ రోడ్‌లో గల బ్రహ్మకుమారీస్ రాజయోగ ధ్యాన కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.. సమాజానికి నిశ్శబ్దంగా కానీ అమూల్యమైన సేవ అందిస్తున్న టైలర్స్ని గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

“చేతి పని ఆత్మ గౌరవం” అనే ప్రధాన అంశంతో జరిగిన ఈ కార్యక్రమంలో టైలరింగ్ వృత్తి గౌరవం, స్వావలంబన ప్రాముఖ్యతను వివరించారు. ప్రాంతం లోని సీనియర్ టైలర్స్ ని కండువాలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. సంస్థ నిర్వాహకులు బి.కె. కృష్ణవేణి నిత్య జీవితంలో వచ్చే ఒత్తిడిని తగ్గించుకుని, సహజరీతి లో ఆధ్యాత్మికత ను అలవాటు చేసుకోవడం మరియు రాజయోగ ధ్యానం ద్వారా మనశ్శాంతిని పొందే మార్గాలను అద్భుతమైన ప్రసంగం ద్వారా వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఆదివారం ఉదయం 10:00 నుండి 12:00 గంటల వరకు లేదా సాయంత్రం 4:00 నుండి 6:00 గంటల వరకు నిర్వహించే ఉచిత ధ్యానం తరగతులకు ఎవరైనా హాజరై లాభం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమం లో టైలర్స్ విశేషాలను ప్రతిబింబిస్తూ స్వీయ రచనతో భావన అక్కయ్య ఆలపించిన చక్కని పాట అందరినీ ఆనందపరిచింది. ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్వహించిన రాజయోగ ధ్యానం ద్వారా అపూర్వమైన శాంతి, ఆనంద అనుభూతి కలిగిందని పాల్గొన్న వారు తమ అనుభవాలను వ్యక్తం చేశారు. ఉచిత ధ్యానం తరగతులు మరియు పిల్లల కోసం నిర్వహించబడే ఉచిత సమ్మర్ క్యాంప్ వివరాల కోసం 8247671672 నంబర్‌ను సంప్రదించవచ్చు.

# విద్యుత్తు సమస్యలపై ఏఈ కి వినతి పత్రం అందజేసిన ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు



**చింతకాని పెన్ సత్తా, మార్చి 03 :**తిమ్మినేనిపాలెం గ్రామంలో విద్యుత్ సమస్యల గురించి మిడిల్ పోల్స్ మరియు కొత్త లైన్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏఈ కి తిమ్మినేని పాలెం గ్రామపంచాయతీ తరపున
వినతి పత్రం అందజేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు మరియు వార్డ్ మెంబర్ షేక్ మీరాసాహెబ్ పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనలో పాండురంగాపురం తండా ప్రజలు......

- నాయక్ కార్భారి వ్యవస్థలను ఏర్పాటు...
- నాయక్ గా బానోతు రవి నాయక్ కార్బరీగా గుగులోత్ బాలునాయక్. గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం....



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మార్చి 03 :**పాల్వంచ మండలంలోని పాండురంగాపురం తండాలో సోమవారం నాయక్ కార్ భారీ వ్యవస్థను గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమాని కి బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్. బానోతు వీరు నాయక్. బంజారా ఆధ్యాత్మిక గురువు గణేష్ మహారాజ్. మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేకమైన ఆచార వ్యవహారాలు. ఐక్యత లో నాయక్ కార్బరి వ్యవస్థ ప్రతి తండాలలో ఉంటుంది ఈ వ్యవస్థ పూర్వం సేవలాల్ మహారాజ్ బంజారా లు దేశవ్యాప్తంగా అక్కడక్కడ ఒక దగ్గర కాకుండా వ్యాపారం చేస్తూ వలసలుగా వెళ్లి వృత్తి ధర్మంగా జీవించేవాళ్లు వారిని సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిని జాగృతం చేసి ఒక దగ్గరే తండాలుగా నివాసాలు ఏర్పాటు చేసి వారి వారి వ్యాపారాలు చేసుకుంటూ స్థిర నివాసాలు గ్రామంలో తండాగా ఏర్పాటు చేసి ప్రతి తండాలో నాయక్ కార్బరి వ్యవస్థను ఏర్పాటు చేశారు ఈ వ్యవస్థ ద్వారా గ్రామంలో కానీ కుటుంబంలో కానీ ఏదైనా సమస్య వస్తే బయటికి వేరే కులస్తుల దగ్గర కి వెళ్లకుండా. పోలీస్ స్టేషన్లో కోర్టులలో చుట్టూ తిరగకుండా ముందుగా నాయక్ కార్బరి లను సంప్రదించి ఆ సమస్యను పరిష్కరించే విధంగా ఆనాడే ముందుచూపుతో లోకల్ కోర్టు ను ప్రవేశపెట్టారు బంజారాల్లో ప్రత్యేకమైన సాంప్రదాయం ఆచారం కలిగిన నాయక్ కార్బరి వ్యవస్థ తెలంగాణలో మళ్లీ పునర్నిర్మాణం అవ్వడానికి ప్రతి తండాలో చిన్న చిన్నగా మళ్లీ సేవలాల్ మహారాజ్ ఆశయం రాబోతుంది అనడంలో అతిశయోక్తి లేదు. భవిష్యత్తులో ప్రతితండాలు నాయక్ కార్బరీ వ్యవస్థను ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకోవాలని. ఇటీవల రూపుల తండా నాయక్ కార్బార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు పాండురంగాపురం గ్రామస్తులు నాయక్ కార్బరీ వ్యవస్థను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పాండురంగాపురం గ్రామం ని చూసి ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రతి ఏడాది ప్రతి తండాలో సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారు కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి కాన్సిరాం కో కన్వీనర్ బద్రు నాయక్. హనుమంతు. బానోత్ పంతులు నాయక్ ముఖ్య హుస్సేన్ నాయక్ ఇస్లావత్ బాలు నాయక్ గూగులోత్ దేవి లాల్ భానొత్ దసురు నాయక్ లాలు నాయక్ జబ్రులాల్ నాగేష్ రాజా వీరేందర్ బానోతు మోగ్య నాయక్ తావుడ నాయక్ గూగులొత్ చందర్ నాయక్ భూక్య మంగ్య నాయక్ గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కొత్త కాలనీలో కొలువు తీరనున్న ముత్యాలమ్మవారు.

- మూడు రోజులపాటు జరగనున్న ప్రతిష్టా మహోత్సవాలు...
- ముత్యాలమ్మ తల్లి తో పాటు ధ్వజస్తంభం పలువురు దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట...
- మూడు వేల మందికి అన్నదానం చేయనున్న స్థలదాత.....



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పెన్ సత్తా, మార్చి 03 :**భద్రాచలం పట్టణంలోని 14 వ వార్డు పరిధిలో గల అశోక్ నగర్ కొత్త కాలనీలో ఈ నెల 8వ తారీఖున శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ద్వజస్తంభ ప్రతిష్ట తో పాటు గణపతి ఆంజనేయ సరస్వతి దుర్గాదేవి పోతురాజుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. కొత్త కాలనీలోని పునర్ నిర్మించిన శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో జరగనున్న ఈ మహత్తర వేడుకల సందర్భంగా 6,7,8, తేదీలలో మూడు రోజులపాటు ప్రతిష్ట మహోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ప్రతిష్టా మహోత్సవాలలో భాగంగా మొదటి రోజు ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాల నుండి అర్చకులు రుత్వికులు పలువురు దంపతుల సమక్షంలో శ్రీ అమ్మవారికి గోపూజ యాగశాల ప్రతిక్షణం గణపతి పూజ పుణ్య వాహవాచనం పంచాంగవ్య ప్రశంస రక్షాబంధనం దీక్ష ధారణ రుత్విక్ కరణం సప్త మాతృక మృత మాతృక ఆరాధన యోగశాల ప్రవేశం అకం దీపారాధన వాస్తు హోమం వాస్తు పర్వజ్ఞీకరణ వాస్తు మంటపారాధన కార్యక్రమాలను అర్చకులు నిర్వహించనున్నారు సాయంత్రం 5 గంటల నుండి అంకురార్పణ దేవత ఆహ్వానం అగ్ని మధనం కుండ సంస్కార ప్రధాన దేవతల హోమాలు తిక్ష హోమం మహాగణపతి ఆంజనేయ లక్ష్మీనారాయణ సుదర్శన మహాలక్ష్మి హోమం పంచామృత జలాధివాసములు నీరాజనం మంత్రపుష్పములు స్వస్తి తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలను సంప్రదాయపద్ధంగా నిర్వహించనున్నారు. రెండో రోజైనా ఏడో తేదీ శనివారం సైతం గణపతి ప్రార్థన అనంతరం మంటప దేవతలకు వనపు కుంకుమార్చన గ్రామ ఉత్సవం ఊరేగింపు ఆదివాసమూర్తులకు రక్షాబంధనం నిర్వహించిన అనంతరం సాయంత్రం ఐదు గంటల నుండి రుద్రా హోమం మృత్యుంజయ హోమం మహా చండీ హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించునున్నారు.

మార్చి 8వ తేదీన విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు.....

మార్చి ఎనిమిదో తారీకు ఆదివారం నాడు ఉదయం 6:30 నుండి గురువందనం గోపూజ గణపతి పూజ పుణ్యవచనం మూల మంత్ర హోమములు అనంతరం రుద్ర హోమం మృత్యుంజయ హోమం మహా చండీ హోమం నిర్వహించి ఉదయం 10 గంటల 55 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట జీవద్వజస్తంభ ప్రతిష్ట తో పాటు ఉపదేవతామూర్తులైన గణపతి ఆంజనేయ సరస్వతి దుర్గాదేవి పోతురాజుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను అంగరంగ వైభవంగా అర్చకులు రుత్వికులు వేదమంత్రోత్సవాల మధ్య మేల తాళాలతో ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించనున్నారు. అంతరం దేవతామూర్తులకు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించి శాంతివోహం మహా పూర్ణోహత్తి బలి బహుకరణ గోకన్యదర్పణ జ్వాల దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శన అవకాశాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం అర్చకులకు వృత్తికులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పండిత సత్కారం నిర్వహించను.

35 సెంట్లు స్థలాన్ని దానమిచ్చి మూడు వేల మందికి అన్నదానం చేయనున్న దాతలు

1986 గోదారి వరదల అనంతరం కాలనీ పెద్దలు ఈ ప్రాంత రక్షణ కోసం తాత్కాలిక ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించుకోగా గ్రామ దేవతగా అభివృద్ధి చెంది కోరిన కోరికలు తీర్చే శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి కి భక్తుల సంఖ్య అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో20 24 సంవత్సరంలో ఆలయ పునర్మానం తలపెట్టిన కాలనీవాసులు ఆలయ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకొని స్థల దాత ను సంప్రదించగా ఎడ్లపల్లి ఆంజనేయులు గంగా లక్ష్మీ దంపతులు వారి కుటుంబానికి చెందిన 35 సెంట్ల స్థలాన్ని ముత్యాలమ్మ తల్లి ఆలయానికి అందించారు. అందులో ఎడ్లపల్లి ఆంజనేయులు గంగా లక్ష్మి దంపతుల సంతానమైన కొప్పుల వెంకట సత్య నారాయణ సత్యవతి దంపతులు కొప్పుల వెంకట సూర్య కుమారి మరియు మణికంఠ, సత్య, రాజేష్ వీర పరమేశ్వరి కుటుంబ సభ్యులు సుమారు 35 సెంట్ల భూమిని ఆలయ అభివృద్ధి కోసం దానంగా అందించారు అంతేకాకుండా 8వ తేదీన జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మూడు వేల మందికి అన్నదాన కార్యక్రమాలు సైతం ఎడ్లపల్లి కుటుంబ సభ్యులే చేయనున్నారు. ఆలయ కమిటీ సభ్యులు విగ్రహాలను అందించగా ఆలయ పునర్మానంతో పాటు ప్రతిష్ట మహోత్సవాలకు పట్టణానికి చెందిన పలువురు దాతలు విధిగా సహాయ సహకారాలను అందించి అశోక్ నగర్ కొత్త కాలనీలో ముత్యాలమ్మ తల్లి గ్రామ దేవతను ప్రతిష్టించేందుకు సిద్ధం చేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ అమ్మవారి ఉత్సవానికి భద్రాచలం పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులతో పాటు ఇతర ప్రాంతాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు తరలి రానున్న నేపథ్యంలో ఆలయ కమిటీ వారు తగిన ఏర్పాట్లను చేపట్టారు.

# నర్సరీలో చిన్న మొక్కలకు గ్రీన్ షెడ్ నెట్ నిర్మాణం పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు



**చింతకాని పెన్ సత్తా, మార్చి 03 :** :చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలో నర్సరీలో చిన్న మొక్కలను ఎండ, వడగాల్పులు మరియు చలి నుండి రక్షించడానికి గ్రీన్ షేడ్ నెట్ షెడ్లు ఉత్తమమైనవి. 50–75% షేడ్ నెట్‌ను ఇనుప పైపులతో 7–8 అడుగుల ఎత్తులో నిర్మించి, మొక్కలకు తగిన నీడ, గాలి ప్రసరణ కల్పించడం ద్వారా ఆరోగ్యంగా నర్సరీలలో మొక్కలు పెంచవచ్చునని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోగుల నరసింహారావు మేటు రామకృష్ణ మడిపల్లి సైదులు రాములు చాపల మడుగు సైదులు ఐతం సీతారాములు పాల్గొన్నారు

# చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం సందర్భంగా చింతకాని గ్రామా టిడిపి ఆధ్వర్యంలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు.

- ముఖ్య అతిథిగా హాజరైన వాసిరెడ్డి రామనాథం మరియు కిలారు మనోహర్.



**చింతకాని పెన్ సత్తా, మార్చి 03 :**చింతకాని మండల కేంద్రంలో సోమవారం నాడు రామాలయం సెంటర్ నందు శ్రీ భూనిలా సమేత చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం సందర్భంగా...టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఐదు మండలాలు ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి పార్టీ పార్లమెంటు కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం మరియు చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ ప్రారంభించారు.

ఈ యొక్క కార్యక్రమానికి మహేంద్ర షోరూం మేనేజర్ పెంట్యాల హుస్సేన్ మరియు పెరికోశం షో రూమ్ మేనేజర్ దండా పవన్ కుమార్ వారి సహకారంతో డెమో ట్రాక్టర్స్ ను పోటీలకు వినియోగించి ఉత్సాహవంతమైన డ్రైవర్స్ నుండి మన్నలు పొందారు. ఈ ట్రాక్టర్ రివర్స్ పోటీలో మొదటి బహుమతి సింగారపు నాగరాజు పందిలపల్లి, రెండవ బహుమతి కోల శ్రీను చింతకాని,మూడో బహుమతి కానుగంటి భాస్కర్ నాగిలిగొండ , నాలుగో బహుమతి పర్వత హరీష్ ఐదవ బహుమతి కూచిపూడి విజయ్ కుమార్, బహుమతులు గెలుపొందడం జరిగింది.వారికి టిడిపిమండల నాయకులు తేలుకుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు వనమా వాసు, టిడిపి గ్రామ శాఖ నాయకులు బండి ప్రసాద్, కిలారు జగన్ మోహనరావు,లగడపాటి నాగేశ్వరరావు, కూచిపూడి సతీష్,మల్లెల సత్యనారాయణ, లగడపాటి సాయి, కోలా నాగేశ్వరరావు, బండి రమణ,షేక్ జానిమియా, మల్లెల సురేష్, కిలారు బాబురావు, కిలారు వేణు గోపాల్

నారాపోగు రామకృష్ణ, వెన్నెబోయిన సురేందర్ ఆడెపు శ్యామ్, షేక్ రహీంతుల్లా పాల్గొనటం జరిగింది.

# ఐటీసీ అనుమతులపై వివాదం

**బూర్గంపాడులో కలప నరికివేతపై ఆరోపణలు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మార్చి 03 :**ఐటీసీ రా మెటీరియల్స్ (కలప విభాగం) అనుమతుల వ్యవహారంలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. దరఖాస్తు చేసిన పొలం ఒకటి కాగా, అనుమతి పొందిన తర్వాత కర్ర నరికిన పొలం మరోటని బాధితుడు బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఆరోపించారు. వివరాల్లోకి వెళ్తే, నాగనేని ప్రోలు శివారులో ఉన్న తన రెండు ఎకరాల పొలంలో జామాయిల్ పంట ఉందని పేర్కొంటూ సౌమ్య అనే యువతి గుత్తేదారు మద్ది బక్కారెడ్డి ద్వారా ఐటీసీ రా మెటీరియల్స్ విభాగానికి అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఆ పొలం లో జామాయిల్ పంట లేనప్పటికీ, అధికారులు పరిశీలన చేయకుండానే అనుమతి మంజూరు చేశారని ఆరోపణలు ఉన్నాయి.

అనుమతి పొందిన తర్వాత జామాయిల్ కర్ర నరికింది మాత్రం సారపాక శివారు ప్రాంతంలో తనకు చెందిన పొలం నుంచేనని బూసిరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై గుత్తేదారు మద్ది బక్కారెడ్డి ని ప్రశ్నించగా, ఐటీసీ రా మెటీరియల్స్ అధికారుల ప్రోత్సాహంతోనే వేరే పొలం నుండి కట్ చేస్తున్నానని సమాధానం ఇచ్చినట్లు చెప్పారు.

ఇక, నాగినేనిప్రోలు ప్రాంతానికి చెందిన వెంకట్రామి రెడ్డి కుటుంబ సభ్యులతో కుమ్మక్కై కర్రను నరికి ఐటీసీకి సరఫరా చేసినట్లు ఆరోపించారు. ఈ ఘటనపై బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు, కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ విషయాన్ని ఐటీసీ రా మెటీరియల్స్ అధికారిగా ఉన్న శ్రీధర్ గారికి, అలాగే జనరల్ మేనేజర్ అమిత్ సింగ్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.


అనుమతులు అక్రమంగా పొందిన గుత్తేదారు మద్ది బక్కారెడ్డి పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారా? లేక ఇటువంటి అక్రమాలకు ప్రోత్సాహం ఇస్తారా? అన్నది ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ఈ ఘటనపై ఐటీసీ అధికారులు, పోలీసుల తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది.



### గల్ఫ్ దేశాల్లో ఏయే దేశంలో ఎంతమంది

## భారతీయులు ఉన్నారంటే..!




పశ్చిమాసియాను యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ గల్ఫ్ దేశాల్లోని భారతీయుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ప్రతీకార దాడులతో గల్ఫ్ దేశాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో ఆయా దేశాల్లోని భారత రాయబార కేంద్రాలు అక్కడున్న భారతీయులను అప్రమత్తం చేస్తూ అడ్వైజరీ జారీ చేశాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో ఓ హెల్ప్ లైన్ కేంద్రాన్ని ప్రారంభించింది. వైమానికి దాడుల కారణంగా విమానాలు రద్దు కావడంతో గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని భారత్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో గల్ఫ్ దేశాల్లో భారతీయుల సంఖ్య ఎలా ఉందంటే..

యూఏఈ 43.26 లక్షలు, కువైట్ 10.36 లక్షలు, బహ్రెయిన్ 3.1 లక్షలు, సౌదీ అరేబియా 27.47, ఖతార్ 8.30, ఒమన్ 6.76 లక్షలు, ఇరాక్ 17,100, ఇరాన్ 10,765

లెబనాన్ 3,040, ఇజ్రాయెల్ 10,500, జోర్డాన్ 17,050.మొత్తంగా గల్ఫ్ దేశాల్లో దాదాపు 90 లక్షల నుంచి కోటి మంది వరకు భారతీయులు ఉన్నారని కేంద్ర విదేశాంగ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## యుద్ధంలోనూ మంగళవారం మళ్లీ తగ్గిన గోల్డ్ రేట్లు.. స్థిరంగా వెండి ధరలు..



అంతర్జాతీయంగా ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధంతో ఆందోళనలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ బంగారం రేట్లు రిటైల్ మార్కెట్లో తగ్గటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. వాస్తవానికి గోల్డ్ అండ్ సిల్వర్ రేట్ల ర్యాలీ భారీగా ఉంటుందని అందరూ ఊహించినప్పటికీ వాస్తవ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఈ క్రమంలో షాపింగ్ చేయాలని అనుకుంటున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు తమ నగరాల్లోని తాజా రేట్లను గమనించి నిర్ణయం తీసుకోవటం బెటర్. మార్చి 3న బంగారం రేట్లు భారీగా తగ్గి ఊరటను కలిగిస్తున్నాయి. దీంతో మార్చి 2 కంటే గ్రాముకు 24 క్యారెట్ల బంగారం రేటు గ్రాముకు రూ.49 తగ్గింది. దీంతో హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప నగరాల్లో స్వచ్ఛమైన బంగారం రేటు రూ.17వేల 002గా కొనసాగుతోంది. ఈ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం రేటు గ్రాముకు రూ.15వేల 585గా తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో కొనసాగుతోంది.

ఇక వెండి విషయానికి వస్తే మార్చి 3, 2026న రేటు కేజీకి రూ.20వేలు తగ్గింది దేశవ్యాప్తంగా. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడపలో కేజీ స్వచ్ఛమైన వెండి రేటు రూ.3లక్షల 15వేల వద్ద ఎలాంటి మార్పులు లేకుండా కొనసాగుతోంది. అంటే గ్రాము ధర రూ.315 వద్ద ఉంది.

### LNG మార్కెట్‌లో యుద్ధ సెగ:

## ఆకాశాన్నంటుతున్న షిప్పింగ్ రెంట్స్.. రేట్లు పెరుగుతాయా?

గల్ఫ్ తీరంలో ఒక్కసారిగా యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో అంతర్జాతీయ ఇంధన మార్కెట్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రాంతీయంగా విస్తరించడం, ప్రపంచంలోనే అతిపెద్ద LNG(లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్) ఉత్పత్తిదారుల్లో ఒకటైన ఖతార్ తన ఉత్పత్తిని నిలిపివేయడం పెను సంచలనం సృష్టించింది. కేవలం 24 గంటల్లోనే అట్లాంటిక్ బేసిన్‌లో ఎల్ఎన్‌జీ ట్యాంకర్ల అద్దె ధరలు ఆకాశాన్ని తాకాయి. షిప్ యజమానులు, బ్రోకర్లు ఒక్కో నౌకకు రోజుకు 2లక్షల డాలర్ల కంటే ఎక్కువ డిమాండ్ చేస్తుండటంతో షిప్పింగ్ రంగం ఆశ్చర్యపోతోంది.మునుపటి రోజు ధరలతో పోలిస్తే ఇది దాదాపు డబుల్. సోమవారం ఉదయం నాటికి స్పార్క్ కమోడిటీస్ అనే షిప్పింగ్ సంస్థ అంచనా వేసిన ధర 61వేల 500 డాలర్లుగా ఉంది. కానీ ప్రస్తుత ఆఫర్ ధరలు ఆ అంచనా కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఈ భారీ ధరలకు సంబంధించి ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ఒప్పందాలు జరగలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతానికి ఇది కేవలం డిమాండ్ స్థాయిలోనే ఉందని, క్షేత్రస్థాయిలో లావాదేవీలు ఇంకా కొలిక్కి రాలేదని వ్యక్తులు గోప్యంగా వెల్లడించారు.ఈ హఠాత్ పరిణామం వెనుక భౌగోళిక రాజకీయ కారణాలు బలంగా ఉన్నాయి. ఖతార్, అబుదాబి వంటి ప్రాంతాల్లో ఉత్పత్తి తగ్గింపు దీర్ఘకాలం కొనసాగితే తప్ప, వాస్తవ లావాదేవీల రేట్లు స్థిరంగా ఇంత భారీ స్థాయిలో ఉండకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రెసిషన్ ఎల్ఎన్‌జీ కన్సల్టింగ్ నిపుణుడు రిచర్డ్ ప్రాట్ అభిప్రాయం ప్రకారం.. అమెరికా నుండి ఆసియా దేశాలకు గ్యాస్ తరలించాలంటే నౌకలు ప్రయాణించాల్సిన దూరం కూడా పెరుగుతుంది. ఈ అదనపు ప్రయాణ భారం కూడా అద్దె రేట్లపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.మొత్తానికి మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసును దెబ్బతీస్తోంది. ఒకవేళ యుద్ధ పరిస్థితులు సద్దుమణగకపోతే, ఇంధన రవాణా ఖర్చులు పెరిగి అది చివరకు వినియోగదారులపై భారంగా మారే ప్రమాదం ఉంది. ప్రస్తుతం మార్కెట్ మొత్తం ఈ ఉద్రిక్తతలు ఎటువైపు దారితీస్తాయోనని గమనిస్తోంది.

# రూ.3 కోట్లు ఇస్తాం.. మమ్మల్ని గల్ఫ్ నుంచి తీసుకెళ్లండి: ప్రైవేట్ జెట్లకు డబ్బున్నోళ్ల ఆఫర్స్




గల్ఫ్ తీరంలో ఇరాన్ క్షిపణులు గర్జిస్తున్నాయి.. డ్రోన్లు ఆకాశాన్ని కమ్మేస్తున్నాయి.. సాధారణ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దిక్కుతోచని స్థితిలో ఉంటే.. కోటీశ్వరుల పరిస్థితి మాత్రం మరోలా ఉంది. పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు ఎగిసిపడుతున్న వేళ.. దుబాయ్, అబుదాబి వంటి విలాసవంతమైన నగరాల్లో నివసించే 'అల్ట్రా రిచ్' ప్రాణాలు కాపాడుకోవడానికి కోట్లు కుమ్మరిస్తున్నారు. కేవలం ఒక్క రోజులో ఈ ప్రాంతం నుంచి సురక్షితంగా బయటపడేందుకు ప్రైవేట్ జెట్ బ్రోకర్లకు 3లక్షల 50వేల డాలర్లు అంటే మన కరెన్సీలో సుమారు రూ. 3కోట్ల 20లక్షలు చెల్లించేందుకు కూడా వెనుకాడటం లేదని సమాచారం.ఇరాన్ చేపట్టిన డ్రోన్, క్షిపణి దాడులతో దుబాయ్ ఆకాశం పొగతో నిండిపోయింది. పేలుళ్లు, ఇంటర్సెప్షన్ల ధాటికి విలాసవంతమైన 'ఫేర్‌మాంట్ ది పామ్' వంటి హోటళ్ల సమీపంలో శిథిలాలు పడి మంటలు చెలరేగడంతో సంపన్నుల్లో వణుకు మొదలైంది. ఇప్పటికే దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం పాక్షికంగా దెబ్బతినడం, విమాన రాకపోకలు నిలిచిపోవడంతో.. కమర్షియల్ ఫ్లైట్స్ కోసం వేచి చూడకుండా సొంతంగా రూట్లు వెతుక్కుంటున్నారు సంపన్నులు. ప్రైవేట్ సెక్యూరిటీ కంపెనీలకు ఫోన్ల మీద ఫోన్లు చేస్తూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ తమను యూరోప్‌కు చేర్చాలని వేడుకుంటున్నారంట.

పస్తుతానికి సౌదీ అరేబియా ఒక్కటే సురక్షితమైన మార్గమని నిపుణులు చెబుతున్నారు. అందుకే దుబాయ్ నుంచి 10 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించి సౌదీకి చేరుకుని, అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో లండన్, పారిస్ వంటి నగరాలకు చెక్కేస్తున్నారంట ఈ అల్ట్రా రిట్. విమానాల లభ్యత తక్కువగా ఉండటం, డిమాండ్ విపరీతంగా పెరగడంతో చార్టర్ ఫ్లైట్ రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఒక్కో విమానానికి మూడు కోట్లకు పైగా వసూలు చేస్తున్నా.. ప్రాణ రక్షణ కోసం కార్పొరేట్ దిగ్గజాలు, సంపన్న కుటుంబాలు అడిగినంత డబ్బు క్షణాల్లో పే చేస్తున్నారు.

యుద్ధం అంటే సామాన్యుడికి చావు భయం.. కానీ ఈ ధనవంతులకు అది తమ విలాసవంతమైన జీవితాన్ని కాపాడుకునే ఖరీదైన పోరాటంలా మారిందని నెటిజన్లు దీనిపై స్పందిస్తున్నారు. క్షిపణుల హోరులో కూడా తమ ప్రైవేట్ సెక్యూరిటీ బలగాల రక్షణలో సరిహద్దులు దాటుతున్న ఈ అల్ట్రా రిచ్ క్లాస్ తీరు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. దుబాయ్ స్కైలైన్ మీద పొగ మేఘాలు కమ్ముకుంటుంటే.. రన్‌వేల మీద నుంచి కోటీశ్వరుల జెట్లు రయ్‌మని దూసుకుపోవటం డబ్బుకు ఉన్న పవర్ ఏంటో చూపిస్తోంది యుద్ధ భూమిలో.

## ఖమేనీ మృతిపై భారత్ మౌనం.. దౌత్య వ్యూహమా? అనివార్యమా?

- ఖమేనీ మృతికి అధికారికంగా సంతాపం తెలపని భారత ప్రభుత్వం
- గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్‌తో సంబంధాలే కారణమన్న విశ్లేషకులు
- కేంద్రం తీరుపై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల విమర్శలు



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ పరిణామంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ, అక్కడి పరిస్థితులు "తీవ్ర ఆందోళనకరం" అని మాత్రమే వ్యాఖ్యానించారు. అయితే, ఖమేనీ మృతికి అధికారికంగా సంతాపం ప్రకటించకపోవడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇరాన్ అధ్యక్షుడి మృతికి జాతీయ సంతాప దినం ప్రకటించిన భారత్, ఇప్పుడు సుప్రీం లీడర్ విషయంలో మౌనం పాటించడం ఈ చర్చకు మరింత బలాన్నిస్తోంది.భారత్ ఈ వైఖరి తీసుకోవడం వెనుక బలమైన దౌత్య కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌తో ఉన్న బలమైన వ్యూహాత్మక సంబంధాలు, అలాగే యూఏఈ, సౌదీ అరేబియా వంటి గల్ఫ్ మిత్రదేశాలతో స్నేహాన్ని దృష్టిలో ఉంచుకుని భారత్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యూఏఈపై జరిగిన దాడులను ప్రధాని మోదీ గతంలోనే తీవ్రంగా ఖండించారు. దీనికి తోడు, కశ్మీర్‌పై గతంలో ఖమేనీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కూడా ఈ కఠిన వైఖరికి ఒక కారణంగా చెబుతున్నారు.భారత ప్రభుత్వ వైఖరిపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కేంద్రం తీరును తప్పుబట్టాయి. ఇది భారత నైతిక నాయకత్వానికి దెబ్బ అని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించగా, ఒక సార్వభౌమ దేశాధినేతను హత్య చేయడాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు.ప్రస్తుతానికి 'వేచి చూసే' ధోరణిని అవలంబిస్తున్నట్లు కేంద్రం సంకేతాలిస్తోంది. పశ్చిమాసియాలో నివసిస్తున్న సుమారు 90 లక్షల మంది భారతీయుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అందువల్ల ఏ పక్షానికీ మద్దతు ప్రకటించకుండా, కేవలం శాంతియుత చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలని భారత్ సూచిస్తోంది.

# మహిళా మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్ల కొత్త వ్యూహం.. ఆ ఫండ్స్‌లోనే పెట్టుబడి




భారతీయ ఆర్థిక వ్యవస్థలో మహిళలు ఇప్పుడు జస్ట్ సేవింగ్స్ చేసేవారిగా మాత్రమే కాకుండా.. వ్యూహాత్మక ఇన్వెస్టర్లుగా కూడా ఎదుగుతున్నారు. ఒకప్పుడు బంగారానికో, పోస్టాఫీసు పొదుపు పథకాలకో పరిమితమైన మహిళలు.. ఇప్పుడు స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులను తట్టుకుంటూ మ్యూచువల్ ఫండ్స్ వైపు అడుగులు వేస్తున్నారు. దేశంలోని మొత్తం 5.34 కోట్ల మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లలో మహిళల వాటా సుమారు 1.38 కోట్లకు చేరిందని ది వెల్త్ కంపెనీ డేటా ప్రకారం వెల్లడైంది. అంటే దాదాపు 26 శాతం మంది మహిళలు ఆర్థిక నిర్ణయాలను స్వతంత్రంగా తీసుకుంటున్నారు. ముఖ్యంగా టైర్-2 సిటీలతో పాటు అభివృద్ధి చెందుతున్న నగరాల్లోని మహిళలు కూడా ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ బాట పడుతున్నారు. మహిళా ఇన్వెస్టర్ల పెట్టుబడి శైలిని గమనిస్తే.. వారు క్రమశిక్షణకు పెద్దపీట వేస్తున్నారు. సుమారు 56 శాతం మంది మహిళలు తమ పోర్ట్‌ఫోలియోలో మ్యూచువల్ ఫండ్స్‌ను అగ్రస్థానంలో ఉంచారు. వీరు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్(సిప్) మార్గంలోనే తమ పెట్టుబడులు పెడుతున్నారు ఎక్కువగా. నెలకు కొంత మొత్తాన్ని క్రమం తప్పకుండా పెట్టుబడుల కోసం కేటాయించడం ద్వారా దీర్ఘకాలిక లక్ష్యాలను చేరుకోవచ్చనే నమ్మకం వారిలో పెరిగింది. అయితే పెట్టుబడి ప్రారంభించని వారిలో అధిక శాతం మంది తమ ఆదాయంలో 10 శాతం కంటే తక్కువ మాత్రమే పొదుపు చేస్తున్నారట. సరైన అవగాహన కల్పిస్తే ఈ వర్గం కూడా పెద్ద ఎత్తున మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది.

ఏఏ వయస్సు మహిళలు ఎలాంటి ఫండ్స్ ఎంచుకుంటున్నారనే వివరాలను పరిశీలిస్తే.. ముందుగా 18 నుండి 35 ఏళ్ల మధ్య ఉన్న యువతులు 'గ్రోత్ ఓరియెంటెడ్' ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారని తేలింది. వీరు రిస్క్ తీసుకోవడానికి వెనుకాడటం లేదట. ఇక 35 నుండి 50 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు తమ పిల్లల చదువులు, పెళ్లిళ్లు, సొంత ఇంటి కలల కోసం బ్యాలెన్స్‌డ్ ఫండ్స్ లేదా హైబ్రిడ్ ఫండ్స్‌ను ఎంచుకుంటున్నారని డేటా చెబుతోంది. 50 ఏళ్లు పైబడిన వారు మాత్రం పెట్టుబడి అసలుకు సేఫ్టీ ఉండేలా డెట్ ఫండ్స్ లేదా తక్కువ రిస్క్ ఉండే లార్జ్ క్యాప్ ఫండ్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే 57 శాతం మంది మహిళలు తమకు ఫైనాన్షియల్ అడ్వైజర్ల నుంచి మరింత స్పష్టమైన సలహాలు కావాలని కోరుకుంటున్నారట.ప్రస్తుతం భారత మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ రూ.81లక్షల 90వేల కోట్ల మార్కును అందుకుంది. ఈ వృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలకమైనది. అయినప్పటికీ 46 శాతం మంది నాన్-ఇన్వెస్టర్లు మ్యూచువల్ ఫండ్ల గురించి మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నారు. కాంప్లెక్స్ విశ్లేషణల కంటే.. సులభంగా అర్థమయ్యే ఇన్వెస్ట్‌మెంట్ బాస్కెట్స్, ట్రాన్స్‌పరెంట్ అడ్వైజరీ సేవలు ఉంటే తాము కూడా ఇన్వెస్ట్ చేస్తామని వారు చెబుతున్నారు. భవిష్యత్తులో మహిళలు కేవలం గృహ అవసరాలకే కాకుండా.. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక భాగస్వాములుగా మారడానికి మ్యూచువల్ ఫండ్స్ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతున్నాయని చెప్పుకోవచ్చు.

## ఎడిటోరియల్

### మరణానికి ముందు మెదడులో అసలేం జరుగుతుంది.. అధ్యయనంలో విస్తుపోయే నిజాలు!

మనిషి పుట్టుక ఎంతటి రహస్యమో, మరణం కూడా అంతకంటే పెద్ద మిస్టరీ. చనిపోయే ఆ కొన్ని క్షణాల ముందు మన మెదడులో ఏం జరుగుతుంది? మన కళ్ల ముందు జీవితం సినిమా రీల్‌లా కనిపిస్తుందా? అనే సందేహాలకు శాస్త్రవేత్తలు ఇప్పుడు సమాధానం కనుగొన్నారు. ఒక వ్యక్తి మరణించే ముప్పై సెకన్ల ముందు మెదడులో జరిగే వింత పరిణామాలను పరిశోధకులు రికార్డ్ చేశారు. ఆ ఆసక్తికరమైన విషయాలు, మరణం అంచున మెదడు పంపే సంకేతాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

**మరణానికి 30 సెకన్ల ముందు.. మెదడులో మెరిసే జ్ఞాపకాలు:**

మరణం సంభవించే సరిగ్గా 30 సెకన్ల ముందు మన మెదడు అత్యంత చురుగ్గా మారుతుందని శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. లూయిస్ విల్ యూనివర్సిటీకి చెందిన న్యూరో సర్జన్ డాక్టర్ అజ్మల్ జెమ్మర్ బృందం, ఒక వృద్ధుడి మెదడు తరంగాలను పరిశీలిస్తున్నప్పుడు ఈ అద్భుతాన్ని గమనించారు. ఇక గుండె ఆగిపోవడానికి కొద్ది క్షణాల ముందు, మెదడులో మనం కలలు కనేటప్పుడు లేదా పాత విషయాలను గుర్తు చేసుకునేటప్పుడు వచ్చే 'గామా ఆసిలేషన్స్' వంటి తరంగాలు కనిపించాయి. అంటే, మనిషి ప్రాణం పోయే ముందు తన జీవితంలోని అత్యంత మధురమైన, ముఖ్యమైన సంఘటనలను ఒక్కసారిగా నెమరువేసుకుంటాడని ఈ పరిశోధన చెబుతోంది. మనకు ఇష్టమైన వ్యక్తులు, మనం సాధించిన విజయాలు ఒక వెలుగులా మెదడులో మెరిసిపోతాయన్నమాట.

**సైన్స్ ఏం చెబుతోంది? ఎలుకల నుంచి మనుషుల వరకు:**

ఇక మెదడుకు రక్త ప్రసరణ ఆగిపోయిన తర్వాత కూడా కొన్ని క్షణాల పాటు నాడీ వ్యవస్థ పని చేస్తూనే ఉంటుంది. ఈ స్థితిలో మెదడు హైపర్-అలెర్ట్ మోడ్‌లోకి వెళ్తుందని పరిశోధకులు గుర్తించారు. నిజానికి 2013లో ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో కూడా ఇలాంటి ఫలితాలే వచ్చాయి, కానీ మనుషుల్లో ఇది స్పష్టంగా రికార్డ్ అవ్వడం ఇదే తొలిసారి. ఇక మనం గాఢ నిద్రలో ఉన్నప్పుడు లేదా ధ్యానం చేస్తున్నప్పుడు మెదడు ఏ స్థాయిలో అయితే ప్రశాంతంగా, స్పష్టంగా ఉంటుందో, మరణానికి ముందు కూడా సరిగ్గా అదే తరహా స్పందనలు కనిపిస్తాయి. ఇక దీనిని బట్టి మరణం అనేది కేవలం శరీరం ఆగిపోవడం మాత్రమే కాదు, మెదడు తన యజమానిని పంపించే ముందు ఇచ్చే ఒక గౌరవ వందనం లాంటిదని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# కొన్ని జాగ్రత్తలు పాటిస్తే...

ప్రస్తుతం మన జీవితంలో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు భాగంగా మారిపోయాయి. కొందరి ఉద్యోగాలు అయితే వీటి మీదే ఆధారపడి ఉంటున్నాయి. తరచూ అంతర్జాలంతో గడిపేవారు గంటల తరబడి పీసీల ముందు కూర్చుంటున్నారు. ఇలా ఎక్కువసేపు డిజిటల్ పరికరాల తెరను చూస్తే కండ్లు ఒత్తిడికి గురై అలసిపోవచ్చని కంటి నిపుణులు చెబుతున్నారు. కొన్నిసార్లు చూపు కూడా దెబ్బతినొచ్చని హెచ్చరిస్తున్నారు. కాబట్టి తప్పనిసరిగా కంప్యూటర్‌తో పనిచేసేవారు కొన్ని జాగ్రత్తలు పాటించటం మంచిదని సూచిస్తున్నారు. -మరీ ప్రకాశవంతమైన లైట్ల వెలుగులో పనిచేస్తే కష్టపడి చూడాల్సి ఉంటుంది. ఫలితంగా కండ్లు త్వరగా, బాగా అలసిపోతాయి. కాబట్టి తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలి. -డిస్‌ప్లే మీద యాంటీగ్లేర్ స్క్రీన్ బిగిస్తే కండ్లకు హాయిగా ఉంటుంది. ఒకవేళ కళ్లద్దాలు ధరిస్తే యాంటీ రిఫ్లెక్టింగ్ పూత ఉన్నవి తీసుకోవాలి. ఇది తెర నుంచి ప్రతిఫలించే కాంతిని కళ్లకు అంతగా చేరకుండా అడ్డుకుంటుంది. -ఒకవైపు ప్రింట్ తీసుకున్న పేజీని, మరోవైపు కంప్యూటర్ తెరను మార్చి మార్చి చూడాల్సి వస్తే తెర పక్కన స్టాండ్‌కు పేజీని అమర్చుకోవాలి. స్టాండు మీద తగినంత వెలుతురు పడేలా చూసుకోవాలి. మీరు డెస్క్ ల్యాంప్‌ను వాడుతున్నట్టయితే దీన్నుంచి వచ్చే కాంతి.. కండ్ల మీద, కంప్యూటర్ తెర మీద గానీ పడకుండా చూసుకోవాలి. -చేసే పని నుంచి తరచూ విరామం తీసుకోవాలి. ప్రతి గంటకూ కనీసం 10 నిమిషాల సేపు విశ్రాంతి తీసుకుంటే మంచిదని నిపుణులు అంటున్నారు. కంప్యూటర్ మీద పనిచేయటం వల్ల తలెత్తే మెడ, వీపు, భుజాల నొప్పి తగ్గటానికిది సాయపడడమే కాకుండా ఇది కండ్ల మీద ఒత్తిడి తగ్గిస్తుంది. -డిస్‌ప్లే సెటింగ్స్ మార్చుకోవడం వల్ల కండ్లకు ప్రయోజనం ఉంటుంది. చుట్టుపక్కల పరిస్థితులకు అనుగుణంగా డిస్‌ప్లే బ్రైట్‌నెస్ మార్చుకోవాలి. వెబ్ పేజీలో తెల్ల భాగాన్ని చూసినప్పుడు కాంతి వస్తున్నట్టు అనిపిస్తే చాలా



బ్రైట్‌గా ఉందని.. మసకగా, బూడిద రంగులో కనిపిస్తే డార్క్‌గా ఉందని అర్థం చేసుకోవాలి. టెక్స్ట్‌సైజు, కాంట్రాస్ట్‌నూ సౌకర్యవంతంగా ఉండేలా అడ్జస్ట్ చేసుకోవాలి. -దూరం వస్తువులను 10-15 సెకండ్ల పాటు చూసి, వెంటనే దగ్గర వస్తువుల మీద 10-15 సెకండ్ల సేపు దృష్టి పెట్టాలి. ఇలా పది సార్లు చేస్తే.. తదేకంగా స్క్రీన్‌ను చూసినప్పుడు బిగుసుకున్న కండరాలు వదులవుతాయి. -తరచూ కంటి రెప్పలను ఆడిస్తూ ఉండాలి. ఇలా చేయడం వల్ల కండ్లు పొడి బారకుండా, చికాకు పడకుండా ఉంటాయి. ఒకవేళ కండ్లు తడారితే డాక్టర్‌ను సంప్రదించాలి. కంప్యూటర్ తెరకూ కండ్లకు మధ్య 20 నుంచి 24 అంగుళాల దూరం ఉండేలా చూసుకోవాలి. తెర మధ్య భాగం కండ్లకు సుమారు 10 నుంచి 15 డిగ్రీల దిగువన ఉండేలా కూర్చోవాలి. ఫలితంగా తల, మెడ మరీ కిందికి లేదా పైకి లేకుండా చూసుకోవచ్చు. కండ్ల మీద అతిగా భారం పడకుండా కాపాడుకోవచ్చు.

# పిల్లల బాధ్యత ఎవరిది?

భార్యా భర్త ఇద్దరూ కలిసి జీవించినంత కాలం పిల్లల బాధ్యత తల్లిదండ్రులిద్దరికీ ఉంటుంది. కానీ పరిస్థితులు అనుకూలించకపోయినా, భర్త వేరే సంబంధాలు పెట్టుకొని కుటుంబాన్ని పట్టించుకోకపోయినా, వదిలేసి వెళ్లిపోయినా, విడాకులు తీసుకున్నా పిల్లల్ని చూసుకునే బాధ్యత తల్లిపైనే ఉంటుంది. ఎన్ని కష్టాలు వచ్చినా తల్లి తన బిడ్డలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. అలాంటి కథనం గురించే ఈ వారం ఐద్వా అదాలత్ (ఐలమ్మ ట్రస్ట్)లో తెలుసుకుందాం...శృతికి దాదాపు 36 ఏండ్లు ఉంటాయి. ఆమెకు మనీష్‌తో పెండ్లి జరిగి 20 ఏండ్లు అవుతుంది. ముగ్గురు పిల్లలున్నారు. బాబు పదో తరగతి, ఒక పాప ఎనిమిది, మరో పాప ఆరో తరగతి చదువుతున్నారు. శృతి ప్రభుత్వ ఆఫీసులో కాంట్రాక్ట్ 'మీ అమ్మ నా ఇంట్లో ఎందుకు ఉండాలి' అని గొడవ పెట్టుకునేవాడు. దాంతో ఆమె రాకుండా ఆగిపోయింది. మనీష్ ప్రవర్తనపై గతంలో నాలుగైదు సార్లు పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. కానీ అతనిలో ఎలాంటి మార్పూ లేదు.

ఇక మనీష్ వాళ్ల అమ్మను పిలిపించి 'అత్తమ్మ.. మనీష్ ఎలాగో ఉద్యోగానికి సరిగ్గా వెళ్లడం లేదు. నేను ఉద్యోగానికి వెళు తుంటే పిల్లల్ని పట్టించుకోలేకపోతున్నాను. పిల్లలు ఏమైపోతారో అని భయంగా ఉంది. మీ అబ్బాయి ఉద్యోగం చేయకపోయినా పర్లేదు. కనీసం పిల్లలను అయినా చూసుకుంటే బాగుంటుంది. కానీ ఆయన చెప్పాపెట్టకుండా వారం పది రోజులు ఇల్లు వదిలి ఎక్కడికో వెళ్లిపోతున్నాడు. నేను అడిగితే 'నా ఇష్టం నేను ఎక్కడ ఉండాలనుకుంటే అక్కడ ఉంటాను. నువ్వెవరు నన్ను అడగటానికి' అంటున్నాడు. మీరైనా పిల్లల్ని చూసుకుంటే నేను ఉద్యోగం చేసుకుంటాను' అంది. అప్పటి నుండి ఆమె పిల్లల్ని చూసుకుంటుంటే శృతి ఉద్యోగానికి వెళుతుంది.

శృతి ఉద్యోగం షిఫ్టులుగా ఉంటుంది. రాత్రి షిఫ్టుల్లో వెళ్లడం, రావడం ఇబ్బందిగా ఉండేది. దాంతో వాళ్ల ఆఫీసుకు దగ్గరలో ఇల్లు తీసుకున్నారు. పిల్లలు కూడా పెద్దవాళ్లయ్యారు. శృతి ఉదయాన్నే లేచి వంట చేసి ఆఫీసుకు వెళ్లేది. వచ్చిన తర్వాత మిగతా పని చేసుకునేది. మనీష్ మాత్రం ఇంట్లో సరిగ్గా ఉండేవాడు కాదు. పైగా శృతికి ఎవరితోనే సంబంధం ఉందని అనుమానించి కొట్టేవాడు. ఇలా చాలా సార్లు జరిగింది. తల్లి కూడా అతన్ని చాలా సార్లు తిట్టింది. దాంతో తల్లిని కూడా ఇంట్లో నుండి గెంటేశాడు. శృతినే బతిమలాడుకొని ఆమెను తిరిగి పిలిపించుకుంది. ప్రస్తుతం చిన్న బాబు ఐదో తరగతి




చదువుతున్నాడు. పిల్లలు భయపడి 'నాన్న మనకు వద్దు' అంటూ ఏడుస్తున్నారు. మనీష్ ఏమో ఒక ట్రాన్స్ జెండర్‌తో కలిసి వేరే ఉంటున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఆమె సహాయం కోసం ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చింది.మేము మనీష్‌ను వాళ్ల అమ్మను పిలిచి మాట్లాడితే 'నేను తప్పు చేశాను. నా కొడుక్కు ఇచ్చి పెండ్లి చేసి ఆ అమ్మాయి జీవితం నాశనం చేశాను. అందుకే నేను ఆమెకే సపోర్ట్ చేస్తున్నాను. మనీష్ బాధ్యత లేకుండా తిరుగుతున్నాడు. నేను శృతితో ఉండి పిల్లల్ని చూసుకుంటాను. మనీష్ గురించి అయితే నాకు తెలియదు. అతను మారతాడనే నమ్మకం కూడా నాకు లేదు. మీరే ఏదో ఒకటి చేయండి. ఎంతైనా తల్లిని కదా.. నా కొడుకూ కోడలు సంతోషంగా ఉండాలనే ఉంది' అన్నది. మనీష్ మాట్లాడుతూ శృతి వేరే వాళ్లతో సంబంధం పెట్టుకుంది. అందుకే నేను వాళ్లందరినీ వదిలి పెట్టి వెళ్లిపోయాను. ఆమె నన్ను కనీసం ఓ మనిషిగా కూడా చూడడం లేదు. చివరకు పిల్లలు కూడా నన్ను తిడుతున్నారు. అలాంటి ఇంట్లో నేను ఎలా ఉంటాను? ఇక నేను ఆమెతో కలిసి ఉండలేను' అన్నాడు.శృతి మాట్లాడుతూ 'నాకు వేరే వాళ్లతో సంబంధం ఉంటే భర్త కావాలని, అతనిలో మార్పు రావాలని ఎందుకు వస్తాను? అత్తమ్మ నా దగ్గర దాదాపు పదేండ్ల నుండి ఉంటుంది. ఆమెకు నేనేంటో తెలుసు. కాబట్టే నాకు సపోర్ట్ చేస్తుంది. కుటుంబాన్ని చూసుకోవడం చేతగాక ఇలాంటి మాటలు మాట్లాడుతున్నాడు. నన్నే తప్పు పడుతున్నాడు. ఈయన నన్ను ఎంత ఇబ్బంది పెట్టినా కేవలం పిల్లలకు తండ్రి కావాలనే ఉద్దేశంతోనే సర్దుకుపోతున్నాను. ఇక అతనితో నేను కలిసి ఉండలేను. ఇప్పుడూ ఆయన మా కోసం చేస్తుంది ఏమీ లేదు. ఏదో చుట్టం చూపుగా వచ్చిపోతున్నాడు. ఇక ఇప్పుడు అది కూడా అవసరం లేదు' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది.మధ్యలో మనీష్ తల్లి కల్పించుకొని 'అయితే నా పేరుతో ఉన్న పొలాన్ని శృతి, పిల్లల పేరుపై రాస్తాను' అంది. దానికి మనీష్ ఒప్పుకోలేదు. 'భార్యా పిల్లలతో ఉండకుండా నీ ఇష్టం వచ్చిన దగ్గర నువ్వు ఉంటే నీకెందుకు రాస్తాను' అంది. మూమే కల్పించుకుని 'చూడు మనీష్.. నువ్వు భార్యా పిల్లలతో కలిసి ఉండనంటున్నావు. ఇక నీకు ఆస్తి ఎలా వస్తుంది? శృతి కష్టపడి పిల్లల్ని పోషించుకుంటుంది. నువ్వు పట్టించుకోకపోతే ముగ్గురు పిల్లల్ని చూసుకోవల్సిన బాధ్యత ఆమెదే కదా. నీకెలా నీకు నచ్చినట్టు జీవించే హక్కు ఉందో, అలాగే శృతికి కూడా ఉంటుంది. శృతికి అండగా మీ అమ్మ, పిల్లలు ఉన్నారు. నీకే ఎవ్వరూ లేరు. రేపు నీ పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఆలోచించుకో' అన్నాము. శృతితో 'నీ భర్త మారకుండా ఇలాగే ప్రవర్తిస్తే నీ నిర్ణయం నువ్వు తీసుకో. నీకు మీ అత్తమ్మ తోడు ఉంది. అలాగే మేము కూడా కావల్సిన సహకారం అందిస్తాము' అని ధైర్యం చెప్పి పంపించాము.

# జుట్టు పోషణకు ఈ పాలు చాలా మంచివి?

మన ముఖంపై మొటిమల మచ్చలను వదిలించుకోవడానికి కొబ్బరి పాలు చాలా అద్భుతంగా పనిచేస్తాయి. కొబ్బరి తురుము నుంచి మనం పాలని తయారు చేయవచ్చు.చర్మం, జుట్టు సంరక్షణలో కొబ్బరి పాలు ఖచ్చితంగా ప్రత్యేక పాత్ర పోషిస్తాయి.అలాగే కొబ్బరి పాలలో అధిక మొత్తంలో సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇందులో విటమిన్ సి, బి ఇంకా ఇ కూడా పుష్కలంగా ఉన్నాయి. ఈ పాలలో కాపర్, సెలీనియం, ఐరన్ ఇంకా మెగ్నీషియం వంటి ఖనిజాలు లభిస్తాయి.కాబట్టి ఇది జుట్టు, చర్మ సమస్యలను చాలా సులభంగా తొలగిస్తుంది.ఇంకా అలాగే ఈ కొబ్బరి పాలలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఇన్ఫెక్షన్ నుంచి కాపాడతాయి. ఇంకా అలాగే సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది. కొబ్బరి పాలను తీసుకొని వాటిని మీ ముఖానికి పట్టించాలి. ఆ తర్వాత తడి టవల్‌తో ముఖాన్ని బాగా తుడుచుకోవాలి. కొబ్బరి పాలలో తేనె, బాదం ముద్ద ఇంకా ముల్తానీ మట్టి కలిపి చర్మానికి రాసుకోవచ్చు. ఒక 20 నిమిషాల పాటు అలాగే ఉంచి ముఖం బాగా కడుక్కోవాలి. ఈ ఫేస్ ప్యాక్ ముడతలు, మొటిమలు ఇంకా మచ్చలను తొలగిస్తుంది.ఇంకా అలాగే జుట్టు పెరుగుదలకు కూడా కొబ్బరి పాలు ఉపయోగపడతాయి. కొబ్బరి పాలను తలస్నానంకి ముందు తలకు బాగా పట్టించాలి. ఐదు నిమిషాలు

అలాగే ఉంచి ఆ తర్వాత శుభ్రంగా తలస్నానం చేయాలి. కొబ్బరి పాలు సహజమైన హెయిర్ కండీషనర్‌గా పనిచేసి జుట్టును ఎంతో మృదువుగా చేస్తుంది.అలాగే కొబ్బరి పాలు వడదెబ్బ నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఎండలో కమిలిపోయిన చర్మంపై కొబ్బరి పాలను అప్లై చేస్తే స్కిన్ ఇన్ఫ్లమేషన్ తగ్గించి, చర్మానికి ఇది చల్లదనాన్ని అందిస్తుంది. కొబ్బరి పాలలో ఉండే యాంటీబ్యాక్టీరియల్ గుణాలు మొటిమల సమస్యలను ఈజీగా దూరం చేస్తాయి.కాబట్టి ఖచ్చితంగా ఈ కొబ్బరి పాలని వాడండి. ఎల్లప్పుడూ చర్మాన్ని అందంగా ఇంకా అలాగే ఎంతో ఆరోగ్యంగా ఉంచుకోండి.



# ఎవరు ఫైనల్‌కు.. ఎవరు ఇంటికి?

**న్యూజిలాండ్ × దక్షిణాఫ్రికా సెమీఫైనల్ నేడు**
**రాత్రి 7 గంటల నుంచి**



టీ20 ప్రపంచకప్‌లో తొలి ఫైనలిస్ట్ ఏ జట్టో ఇంకొన్ని గంటల్లో తేలిపోనుంది. బుధవారం జరిగే సెమీస్‌లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ తలపడనున్నాయి. రెండు జట్లూ తొలి టీ20 ప్రపంచకప్ ట్రోఫీ కోసం ఆరాటపడుతున్న నేపథ్యంలో ఈ మ్యాచ్ ఆసక్తి రేపుతోంది. హోరాహోరీ సమరం ఖాయంగా కనిపిస్తోంది. కానీ ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో తలపడ్డ అయిదుసార్లూ నెగ్గిన రికార్డుండడం దక్షిణాఫ్రికాకు కలిసొచ్చేదే.

**జోరుమీద దక్షిణాఫ్రికా**

సెమీస్‌లో దక్షిణాఫ్రికానే ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోందనడంలో సందేహం లేదు. ఆ జట్టు అద్భుతమైన ఫామ్‌లో ఉంది. అప్రతిహత విజయాలతో సాగుతోంది. గ్రూపు దశలోనూ, సూపర్ 8లోనూ సఫారీ జట్టు ఓడిపోలేదు. ప్రత్యర్థులపై సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. దక్షిణాఫ్రికా ఆత్మవిశ్వాసంతో పోటీకి సిద్ధమైంది. అదిరే బ్యాటింగ్ లైనప్ ఆ జట్టు సొంతం. టాప్ ఆర్డర్ నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడుతోంది. ముఖ్యంగా కెప్టెన్ మార్‌క్రమ్ భీకర ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటివరకు ఈ టోర్నీలో 53.60 సగటు, 175.16 స్ట్రైక్‌రేట్‌తో 268 పరుగులు చేశాడు. మూడు అర్ధసెంచరీలు సాధించాడు. మూడో స్థానంలో వచ్చే రికెల్టన్ 171.42 స్ట్రైక్‌రేట్‌తో 228 పరుగులు చేశాడు. ప్రమాదకర బ్రెవిస్, మిల్లర్, స్టబ్స్‌లతో మిడిల్ ఆర్డర్ కూడా బలంగా కనిపిస్తోంది. యాన్సెన్ కూడా ధాటిగా ఆడగలవాడే. రబాడ, ఎంగిడి, బోష్, యాన్సెన్, కేశవ్ మహరాజ్‌లతో దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంతో పదనుగా ఉంది. ఎంగిడి స్లో బంతులను మంచి ఫలితాలు రాబడుతుండగా.. బోష్ ఆఖరి ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తున్నాడు. వీళ్లిద్దరితో పాటు యాన్సెన్ కూడా ఈ టోర్నీలో పదికి పైగా వికెట్లు పడగొట్టాడు. కేశవ్ మధ్య ఓవర్లలో ప్రత్యర్థికి కళ్లెం వేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. రబాడ తన టాప్ ఫామ్‌ను అందుకోవాల్సివుంది. గ్రూప్ దశలో న్యూజిలాండ్‌పై గెలవడం దక్షిణాఫ్రికాను మానసికంగా పైచేయిలో నిలుపుతోంది.

**కివీస్ పుంజుకునేనా..!**

సఫారీ జట్టును నిలువరించాలంటే న్యూజిలాండ్ గొప్పగా పుంజుకోవాల్సింది. సెమీస్ చేరడానికి ఆ జట్టుకు కష్టపడక తప్పలేదు. సూపర్ 8లో తన చివరి మ్యాచ్‌లో పరాజయంతో కివీస్.. ఇతర ఫలితాలపై ఆధారపడాల్సివచ్చింది. అయితే దక్షిణాఫ్రికా అంత భీకరంగా కనిపించకపోయినా కివీస్‌కు కూడా మంచి లైనప్పే ఉంది. కానీ బ్యాటర్లు జోరందుకోవాలి. టోర్నీలో ఓపెనర్ సీఫెర్ట్ ఆ జట్టు టాప్ స్కోరర్. అతను 43.20 సగటు, 157.66 సగటుతో 216 పరుగులు చేశాడు. టోర్నీ ఆరంభంలో చెలరేగిన అతడు.. ఆ తర్వాత అదే స్థాయి ప్రదర్శన చేయలేకపోయాడు. అలెన్ లయలోనే ఉన్నా.. భారీ ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. ఓపెనర్లు శుభారంభాన్నివ్వాలని కివీస్ కోరుకుంటోంది. బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందని భావిస్తున్న పిచ్‌పై ఫిలిప్స్, మిచెల్, రచిన్ కూడా బ్యాట్ ఝుళిపించడం కివీస్‌కు చాలా అవసరం. మొదట బ్యాటింగ్ చేస్తే.. 200పై స్కోరు సాధిస్తేనే కివీస్ పోటీలో నిలవగలుగుతుంది. అందుకు బ్యాటర్లు సమష్టిగా రాణించాలి. ఇప్పటివరకు బ్యాటుతో ఆశించినంతగా రాణించలేకపోయిన రచిన్.. ఈసారైనా బ్యాట్ ఝుళిపిస్తాడో లేదో చూడాలి. అయితే కెప్టెన్ శాంట్నర్ బ్యాటుతోనూ చక్కని ఫామ్‌లో ఉండడం ఆ జట్టుకు సానుకూలాంశం. అతడు మెరుపు ఇన్నింగ్స్‌తో కీలక సూపర్ 8 మ్యాచ్‌లో శ్రీలంకపై కివీస్ నెగ్గడంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక సఫారీ హిట్టర్లను అడ్డుకోగల స్పిన్నర్లు కివీస్‌కు ఉన్నారు. కెప్టెన్ శాంట్నర్‌తో పాటు రచిన్, ఫిలిప్స్ సమష్టిగా రాణించారు. ఈ మ్యాచ్‌లో ఎలా బౌలింగ్ చేస్తారో చూడాలి. రచిన్ 7 కన్నా తక్కువ ఎకానమీతో 9 వికెట్లు పడగొట్టాడు. అయితే దక్షిణాఫ్రికా బ్యాటర్లకు సవాలు విసరడానికి నాణ్యమైన మణికట్టు స్పిన్నర్ లేకపోవడం న్యూజిలాండ్‌కు లోటే. ఇష్ సోధి పెద్దగా ఫామ్‌లో లేడు. తొలి స్పెల్‌లో ఫాస్ట్‌బౌలర్ ఫెర్గూసన్ బౌలింగ్ న్యూజిలాండ్‌కు చాలా కీలకం.

**పిచ్.. వాతావరణం**

ఈడెన్ గార్డెన్స్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందని భావిస్తున్నారు. భారీ స్కోర్లు నమోదు కావొచ్చు. టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకునే అవకాశాలు మెండు. మ్యాచ్‌కు వర్షం ముప్పు లేదు. అయినా సెమీఫైనల్‌కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ వర్షం వల్ల మ్యాచ్ నిలిచిపోతే.. ఆగిపోయిన దగ్గరి నుంచే తర్వాతి ఆట కొనసాగుతుంది. రెండో రోజు ఆట కూడా రద్దయితే సూపర్ 8 దశను మెరుగ్గా ముగించిన జట్టు ముందంజ వేస్తుంది. సూపర్-8 గ్రూప్-1లో దక్షిణాఫ్రికా ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా.. మూడు పాయింట్లతో గ్రూప్-2 నుంచి కివీస్ ముందంజ వేసింది.

# అగ్రస్థానంలో స్మృతి



దుబాయ్: ఐసీసీ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత క్రికెట్ స్టార్ స్మృతి మంధాన (790 పాయింట్లు) అగ్రస్థానంలో నిలిచింది. గత కొన్ని నెలలుగా 50 ఓవర్ల ఫార్మాట్లో స్థిరంగా రాణిస్తున్న ఈ ఓపెనర్.. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌లో ఒక అర్ధసెంచరీతో సహా 123 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ లారా వోల్వార్ట్ (782), బెత్ మూనీ (ఆస్ట్రేలియా, 749) తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఆస్ట్రేలియా వెటరన్ వికెట్ కీపర్ బ్యాటర్ అలీసా హీలీ (744) నాలుగో స్థానంలో ఉంది. భారత్‌తో మూడో వన్డేలో ఆమె భారీ శతకం (158) సాధించింది. మరో ఆసీస్ అమ్మాయి ఆష్లీ గార్డ్‌నర్ (724) అయిదో ర్యాంకు దక్కించుకుంది. భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ కౌర్ (652), జెమీమా రోడ్రిగ్స్ (635)... వరుసగా 9, 12వ ర్యాంకుల్లో ఉన్నారు. బౌలర్లలో దీప్తి శర్మ (614) మాత్రమే టాప్-10 (పదో ర్యాంకు) చోటు సంపాదించింది. ఈ జాబితాలో అలానా కింగ్ (ఆస్ట్రేలియా, 775) అగ్రస్థానంలో ఉంది.

# నం.1కు లక్ష్య షాక్

## ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్



బర్మింగ్‌హామ్: ఆల్‌ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో తొలి రోజే సంచలన ఫలితం..! డిఫెండింగ్ ఛాంపియన్ షి యుకి (చైనా)ని భారత స్టార్ లక్ష్యసేన్ ఇంటిముఖం పట్టించాడు. మంగళవారం పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో లక్ష్య 23-21, 19-21, 21-17తో షి యుకిని కంగుతినిపించాడు. తొలి గేమ్ నుంచే ఈ పోరు హోరాహోరీగా సాగింది. అయినా విరామ సమయానికి లక్ష్య 11-7తో ఆధిక్యంలో నిలిచాడు. ఒక దశలో 17-12తో తేలిగ్గా గేమ్ గెలిచేలా కనిపించాడు. కానీ యుకి 20-20తో స్కోరు సమం చేశాడు. కానీ ఒత్తిడికి నిలిచిన లక్ష్య.. రెండు పాయింట్లు సాధించి తొలి గేమ్ గెలిచాడు. రెండో గేమ్‌లో షి యుకి మెరుగ్గా ఆడినా.. లక్ష్య మాత్రం తగ్గలేదు. 13-19తో వెనుకబడిన స్థితి నుంచి 18-19తో ప్రత్యర్థిని సమీపించాడు. కానీ ఆఖర్లో తడబడి గేమ్ కోల్పోయాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లోనూ ఆరంభంలో పోటీ నువ్వానేనా అన్నట్లు సాగింది. అయితే దూకుడు పెంచిన లక్ష్య.. 16-11తో ఆధిక్యం నిలిచాడు. ఆ తర్వాత అదే జోరుతో గేమ్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో మాళవిక బాన్సోద్ 11-21, 6-21తో చెన్ యూఫీ (చైనా) చేతిలో ఓడిపోయింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్లో పుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ జంట 15-21, 21-15, 18-21తో హిరోటా-సకురమోటో (జపాన్) జోడీ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో ద్వయం 21-17, 21-19తో హూ పాంగ్-చెంగ్ సు యిన్ (మలేసియా) జోడీ చేతిలో ఓడింది.

# సంయుక్త సైలెంట్ గానే దూసుకెళ్తుందిగా




**చాక్లెట్ లేదా ఎస్ప్రెస్సో? సాక్షి మాలిక్ యొక్క సిజ్లింగ్ మిర్రర్ మూమెంట్**

సంయుక్త మీనన్ కు మలయాళ సినీ ఇండస్ట్రీలో ఇప్పటికే మంచి గుర్తింపు ఉంది. అక్కడ చేసిన విభిన్న పాత్రల ద్వారా తన నటనా సామర్థ్యాన్ని ఋజువు చేసుకున్న ఆమె, ఇప్పుడు టాలీవుడ్ లో కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నారు. నటనా ప్రాధాన్యమున్న పాత్రలను ఎంపిక చేసుకుంటూ కెరీర్లో సంయుక్త మీనన్ ముందుకు వెళ్తున్నారు.సంయుక్త రీసెంట్ టైమ్స్ లో గ్లామర్ కంటే యాక్టింగ్ ఓరియెంటెడ్ సినిమాలనే చేసుకుంటూ కెరీర్లో ముందుకెళు_న్నారు. ప్రస్తుత కాలంలో గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యమిచ్చే హీరోయిన్ల కొరత ఎక్కువవుతున్న నేపథ్యంలో సంయుక్త తనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకుంటున్నారు. సంయుక్త స్క్రీన్ పై సైలెంట్ గా కనిపించినా, ఫ్రేమ్ ను తనవైపు తిప్పుకునే సామర్థ్యం ఆమెకుంది.

**నారీ నారీ నడుమ మురారితో స్పెషల్ ఇంపాక్ట్**

రీసెంట్ గా సంయుక్త నటించిన సినిమాల్లో స్క్రీన్ పై ఆమె కనిపించే టైమ్ తక్కువైనా, తన ప్రెజెన్స్ తో ఆడియన్స్ దృష్టిని పూర్తిగా ఆకర్షించే శక్తి ఆమెకు ఉందని తాజాగా మరోసారి ప్రూవ్ అయింది. రీసెంట్ గా శర్వానంద్ నటించిన నారీ



నారీ నడుమ మురారి సినిమాలో సంయుక్త క్యారెక్టర్ పెద్దది కాకపోయినా, తెరపై కనిపించిన ప్రతీ ఫ్రేమ్‌లోనూ ఆమె స్పెషల్ ఇంపాక్ట్ చూపించింది.కళ్లలో ఆకర్షణ, ఎమోషన్స్ ను పలికించడంతో పాటూ మంచి డైలాగ్ డెలివరీ.. ఈ మూడు అంశాలు సినిమాలో ఆమె క్యారెక్టర్ ను హైలైట్ చేశాయి. కథలో భాగంగా మాత్రమే కాకుండా సీన్ కు బలం చేకూర్చే నటిగా సంయుక్త నటించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఇక రీసెంట్ గా వచ్చిన స్వయంభు టీజర్ లో కూడా అదే అంశం స్పష్టమైంది.

స్వయంభు మూవీలో

నభా నటేష్ గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ, సంయుక్త మాత్రం యోధురాలిలా కనిపిస్తూ టీజర్ తోనే తనదైన ముద్ర వేశారు. టీజర్ లో ఆమె లుక్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ షాట్స్ లో కనిపించిన తీరు ఇవన్నీ హైలైట్ గా నిలవగా, గ్లామర్ కు భిన్నంగా, కంటెంట్ ఆధారంగా నిలిచే పాత్రలను ఎంచుకుంటూ ఆమె సైలెంట్ గానే తన కెరీర్ గ్రాఫ్ ను పెంచుకుంటున్నారు. చిన్న పాత్ర అయినా, పెద్ద ఇంపాక్ట్ చూపించగల నటిగా సంయుక్త మీనన్ పేరు బలంగా వినిపిస్తోంది. స్వయంభు లాంటి ప్రాజెక్టులు ఆమెకు మరిన్ని అవకాశాలు తెచ్చి పెట్టే అవకాశముంది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com